News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :116 | ఖమ్మం | గురువారం, జూన్ 12, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 50 నిమిషాలు..18 ప్రశ్నలు..

## కాళేశ్వరం కమిషన్ ఎదుట ముగిసిన కేసీఆర్ విచారణ
## ఆనకట్టల నిర్మాణంపై నిర్ణయం ఎవరిది.. ప్రశ్నించిన కమిషన్



- ఆ నిర్ణయాలన్నీ ఇంజనీర్లవే!
- బ్యారేజీల లోకేషన్ల మార్పు, నీటి నిల్వపై డెసిషన్స్ వాళ్లే తీసుకున్నరు: కేసీఆర్
- టెక్నికల్ అంశాలతో నాకు సంబంధం లేదు
- కాళేశ్వరం నిర్మాణంపైనే మేం నిర్ణయం తీసుకున్నం
- ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి దానికీ కేబినెట్ ఆమోదం ఉన్నదని వెల్లడి
- 'విట్నెస్ 115'గా కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు
- ఆరోగ్యం బాగోలేదని చెప్పడంతో ఇన్‌సైడ్ విచారణకు అనుమతి.. వన్ టు వన్‌గా కొనసాగిన ఎంక్వైరీ
- కాళేశ్వరంపై పీపీటీని కమిషన్‌కు అందజేసిన బీఆర్ఎస్ చీఫ్

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల లొకేషన్ల మార్పు, బ్యారేజీలలో నీళ్లు నింపడం సహా ఇతర టెక్నికల్ అంశాలకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఇంజనీర్లే తీసుకున్నారని కాళేశ్వరం కమిషన్ ముందు బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ చెప్పినట్టు తెలిసింది. కాళేశ్వరం నిర్మించాలని ప్రభుత్వమే నిర్ణయం తీసుకున్నదని, దీనికి సంబంధించి ప్రతి నిర్ణయానికీ కేబినెట్ ఆమోదం ఉన్నదని.. అయితే ప్రాజెక్టుకు సంబంధించిన టెక్నికల్?అంశాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, అది ఇంజనీర్ల బాధ్యత అని ఆయన పేర్కొన్నట్టు సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీళ్లు నింపాలని తాను ఎవరినీ ఆదేశించలేదని, అది పూర్తిగా సాంకేతికపరమైన అంశమైనందున ఇంజనీర్లు చూసుకుంటారని అన్నట్టు తెలిసింది. "బ్యారేజీలు, పంప్‌హౌస్‌లలో ఏ లెవెల్‌లో ఎన్ని నీళ్లుంటాయి? ఎంత స్టోర్?చేయాలి? ఎన్ని ఎత్తిపోయాలనేది ఇంజనీర్లే చూసుకుంటారు. ఇందులో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం ఉండదు" అని పేర్కొన్నట్టు సమాచారం. బుధవారం 'విట్నెస్?115'గా కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్? విచారణకు కేసీఆర్ హాజరయ్యారు.

వివరాలు 2లో..

## కిషన్ రెడ్డిపై మోడీకి ఫిర్యాదు చేయొచ్చుకదా?..




- కిషన్ రెడ్డిపై రేవంత్ రెడ్డి విమర్శలు.. స్పందించిన రాజాసింగ్
- తెలంగాణ ప్రాజెక్టులకు కిషన్ రెడ్డి అడ్డంకి అన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో విమర్శలు ఎందుకు? ఇక్కడే అడగొచ్చుగా అని రాజాసింగ్ ప్రశ్న
- కిషన్ రెడ్డి అంశంపై మోడీకి ఫిర్యాదు చేయొచ్చు కదా అన్న రాజాసింగ్

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. రాజాసింగ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో ఉన్నప్పుడు ఏమీ మాట్లాడకుండా, ఢిల్లీ వెళ్లిన తర్వాత కిషన్ రెడ్డిపై రేవంత్ రెడ్డి మండిపడతారు" అని అన్నారు. కొన్ని రోజుల క్రితం కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఒకే సభా కార్యక్రమంలో పాల్గొన్నారని గుర్తు చేస్తూ, "అప్పుడు కిషన్ రెడ్డిని కలిసినప్పుడు రేవంత్ రెడ్డి ఈ విషయంపై ఎందుకు అడగలేదు?" అని నిలదీశారు. ఒకవేళ కిషన్ రెడ్డి నిజంగానే రాష్ట్రానికి అన్యాయం చేస్తుంటే, ఆ విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేయవచ్చు కదా అని కూడా ఆయన సూచించారు.

# మరో అవి'నీటి' తిమింగలం

- అనిశా వలలో నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్
- రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 13 చోట్ల తనిఖీలు
- కళ్లు చెదిరే ఆస్తుల గుర్తింపు
- మార్కెట్‌లో వాటి విలువ రూ.150 కోట్లుగా అంచనా





నీటిపారుదల శాఖలో మరో అవినీతి తిమింగలం బయటపడింది. కరీంనగర్ జిల్లా చొప్పదండి డివిజన్ ఈఈగా పనిచేస్తున్న నూనె శ్రీధర్‌కు చెందిన ఇళ్లు, బంధువుల నివాసాలు తదితర 13 ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ(అనిశా) బుధవారం ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆయన కాళేశ్వరం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఈ)గా పనిచేస్తున్నప్పుడు రూ.కోట్ల ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలున్నాయి. ఈ తనిఖీల్లో కళ్లు చెదిరే ఆస్తులు బయటపడ్డాయి. వాటి విలువ మార్కెట్‌లో రూ.150 కోట్లకు పైగానే ఉంటుందని ప్రాథమిక అంచనా. హైదరాబాద్‌లోని మలక్‌పేట, అమీర్‌పేట, తెల్లాపూర్, షేక్‌పేట్‌లతోపాటు ఆయన పనిచేస్తున్న కరీంనగర్ జిల్లా చొప్పదండిలోని ఎస్సారెస్పీ కార్యాలయం, సిద్దిపేటలో అనిశా అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అక్రమార్జనతో హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లను సైతం స్థాపించారని, కుమారుడి పెళ్లికి అతిథులను విమానంలో థాయ్‌లాండ్‌కు తరలించిట్లు గుర్తించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అనిశా ఆయన్ని అరెస్టు చేసింది.

వివరాలు 2లో..

## కొత్త మంత్రులకు శాఖలు..
# మంత్రి వివేక్ వెంకటస్వామికి కార్మిక,మైనింగ్ శాఖ

- కొత్త మంత్రులు వివేక్, లక్ష్మణ్, శ్రీహరికి శాఖలు ఖరారు చేసిన సీఎం రేవంత్
- తెలంగాణలో కొత్తగా నియమితులైన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపు
- అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ బాధ్యతలు
- గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖల అప్పగింత
- వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక శాఖలు
- ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు కేటాయింపు
- మంత్రివర్గంలో 15కు చేరిన సభ్యుల సంఖ్య



హైదరాబాద్: కొత్త మంత్రులకు ఏ శాఖలు కేటాయిస్తారనే ఉత్కంఠకు తెరపడింది. జూన్ 8న మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన ముగ్గురికి బుధవారం (జూన్ 11) రాత్రి ప్రభుత్వం శాఖలు కేటాయించింది. ఒక్కో మంత్రికి రెండు శాఖల చొప్పున

వివరాలు 2లో..

# సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీకి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

- కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది
- ఈ సందర్భంగా రేపు తల్లులకు కానుకగా తల్లికి వందనం పథకం ప్రారంభం
- తల్లికి వందనం నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం
- 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు
- ఈ పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ. 8,745 కోట్లు జమ చేయనున్న ప్రభుత్వం

వివరాలు 2లో..



# మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో డ్రగ్స్ కలకలం.. రిసార్ట్‌పై పోలీసుల దాడి.. గంజాయి స్వాధీనం!



- సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకలపై పోలీసుల ఆకస్మిక దాడులు
- చేవెళ్లలోని త్రిపుర రిసార్టులో గంజాయి, భారీగా విదేశీ మద్యం పట్టివేత
- సినీ, రాజకీయ ప్రముఖుల పిల్లలు కూడా ఉన్నట్లు వార్తలు
- టాలీవుడ్‌లో మాదకద్రవ్యాల వినియోగంపై మళ్లీ తీవ్ర ఆందోళన
- ఘటనపై కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు

వివరాలు 2లో..

# కేసీఆర్.. కిషన్‌రెడ్డి ఒక్కటే


- అందుకే తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారు
- కాళేశ్వరం నిబంధనల ప్రకారమే జరిగిందన్న ఈటల.. దాన్నే సమర్థించిన కిషన్‌రెడ్డి
- మోదీ, అమిత్‌షా మాటలకు భిన్నమైన ఈ ధోరణి దేనికి సంకేతం?
- ఆ ప్రాజెక్టుపై రెండుమూడు రోజుల్లో అన్ని విషయాలూ చెబుతా
- అధిష్ఠానంతో చర్చ మంత్రివర్గ శాఖలపై కాదు.. కర్ణాటకలో కులగణనపైనే..
- కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ప్రవేశం లేదు
- దిల్లీలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



కేసీఆర్, కేటీఆర్, కిషన్‌రెడ్డిల ఆలోచన ఒకటే తీరుగా ఉందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులను వారు అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం విషయంలో విచారణ కమిషన్ ఎదుట ఈటల ఇచ్చిన వాంగ్మూలం.. కేసీఆర్ వాదనలకు అనుగుణంగానే ఉందని, దాన్నే కిషన్‌రెడ్డి కూడా సమర్థించడంలో ఆంతర్యమేమిటని సీఎం ప్రశ్నించారు. తాను ఉన్నంతవరకు.. కేసీఆర్ కుటుంబంలో ఎవరినీ కాంగ్రెస్‌లోకి రానివ్వబోనని స్పష్టం చేశారు. దిల్లీకొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో మాట్లాడిన అనంతరం హైదరాబాద్‌కు పయనమయ్యే ముందు బుధవారం మధ్యాహ్నం తన అధికార నివాసంలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా

వివరాలు 2లో..

# జనాభా పెరుగుదలలో ఇస్లాం ఫస్ట్..
## నాల్గో స్థానంలో హిందూ మతం..అధ్యయనాల్లో వెల్లడి



షాకింగ్ రిపోర్టు..ప్రపంచంలో ఇస్లాం మతం అత్యంత వేగంగా విస్తరిస్తోంది.. నాల్గో స్థానంలో హిందూ మతం..కేవలం పదేళ్లలో ముస్లిం జనాభా 347 మిలియన్లు పెరిగింది. ఇది ప్రపంచంలోని అన్ని మతాల పరంగా జనాభా చూస్తే గణనీయమైన మార్పు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మతం ఇస్లాం.. హిందూ మతం నాల్గవ స్థానంలో ఉందని వెల్లడించింది ఓ అధ్యయనం. ఈ రిపోర్టులు 2010 నుంచి 2020 వరకు ప్రపంచ మత జనాభాలో

వివరాలు 2లో..

# చదువుకునే పిల్లలందరికీ 'తల్లికి వందనం'



- కొత్త విద్యా సంవత్సరం వేళ 'తల్లికి వందనం' పథకానికి సీఎం ఆమోదం
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి సందర్భంగా ఈ పథకం అమలు
- చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ప్రతి తల్లికీ లబ్ధి
- 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8745 కోట్లు జమ
- సూపర్ సిక్స్ హామీల్లో మరొకటి నెరవేరిందని మంత్రి లోకేశ్ వెల్లడి
- ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు

వివరాలు 2లో..

# మరో అవి'నీటి' తిమింగలం

**బయటపడిన అక్రమాస్తులివీ**

బుధవారం చేసిన తనిఖీల్లో శ్రీధర్‌కు సంబంధించి... తెల్లాపూర్‌లో విల్లా, షేక్‌పేట్‌లోని స్కైహై గేటెడ్ కమ్యూనిటీలో 4,500 చదరపు అడుగుల ఒక ఫ్లాట్, అమీర్‌పేటలో కమర్షియల్ కాంప్లెక్స్, కరీంనగర్లో మూడు ఫ్లాట్లు, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్లలో ఒక్కోటి చొప్పున మూడు భవనాలు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, 19 ఇళ్ల స్థలాలు, రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను అనిశా అధికారులు గుర్తించారు. ఈ సోదాలు మరికొద్ది రోజులు కొనసాగనున్నాయి. లాకర్లను తెరవడంతోపాటు బ్యాంకు ఖాతాల్లో లావాదేవీల వివరాలను రాబట్టనున్నారు. సోదాల్లో దొరికిన పత్రాల ఆధారంగా మరికొన్ని ఆస్తులను గుర్తించే అవకాశముంది. ముఖ్యంగా శ్రీధర్‌కు బినామీలుగా వ్యవహరించిన వారిని గుర్తించనున్నారు.

**బంధువుల ఇళ్లలో తనిఖీలు**

కరీంనగర్ జిల్లా చొప్పదండి డివిజన్ ఈఈగా పనిచేస్తున్న శ్రీధర్ స్థానిక ఆర్టీసీ వర్క్‌షాప్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్నారు. హైదరాబాద్ నుంచి అనిశా అధికారుల బృందం ఉదయం 6 గంటలకు కరీంనగర్‌కు చేరుకుని ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించినట్లు తెలిసింది. అనంతరం ఆయన్ని అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. చొప్పదండిలోని నీటిపారుదల శాఖ కార్యాలయానికి వెళ్లిన మరో బృందం అక్కడ దస్త్రాలను పరిశీలించింది. కరీంనగర్‌లోని భాగ్యనగర్‌లో శ్రీధర్ తన అత్తగారింట్లో కింద భవనంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అక్కడ కరీంనగర్ డీసీపీ రమణమూర్తి నేతృత్వంలోని సిబ్బంది తనిఖీలు చేపట్టి పలు వివరాల్ని సేకరించారు. శ్రీధర్ భాగస్వామ్యం ఉన్న కరీంనగర్‌లోని ఓ హోటల్‌లోనూ తనిఖీలు చేపట్టారని తెలిసింది. హనుమకొండలోని ప్రశాంత్‌నగర్‌లో నివాసముంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న శ్రీధర్ సోదరుడు యుగంధర్ ఇంట్లోనూ మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు తనిఖీ చేశారు. ఇక్కడ ఎలాంటి ఆధారాలు లభించలేదని అనిశా అధికారి సాంబయ్య వెల్లడించారు.

**వెల్లడవుతున్న కాళేశ్వరం ఇంజినీర్ల బాగోతం**

కాళేశ్వరం ఈఎన్సీగా పనిచేసిన హరిరామ్ ఇటీవల అనిశాకు దొరికిన విషయం తెలిసిందే. ఇదే ప్రాజెక్టులో పనిచేసిన శ్రీధర్ కూడా తాజాగా అనిశాకు పట్టుబడటం చర్చనీయాంశమైంది. నీటిపారుదల శాఖలో దాదాపు 30 ఏళ్లకుపైగా పనిచేసిన హరిరామ్ వద్ద అధికారిక లెక్కల ప్రకారం రూ.11 కోట్ల ఆస్తులు గుర్తించారు. అనధికారికంగా వాటి విలువ రూ.100 కోట్ల వరకు ఉంటుంది. ఉద్యోగంలోకి దాదాపు 20 ఏళ్ల క్రితం వచ్చిన శ్రీధర్ వద్ద అంతకంటే ఎక్కువ ఆస్తులు దొరకడం గమనార్హం. అమీర్‌పేటలోని వాణిజ్య సముదాయం, తెల్లాపూర్‌లో విల్లాల విలువే రూ.40 కోట్లకుపైగా ఉంటుందని సమాచారం. పైగా అవినీతి సొమ్ముతో ఆయన వివిధ వ్యాపారాలను ప్రారంభించడం గమనార్హం. కరీంనగర్, సిద్దిపేటలలో హోటల్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టడంతోపాటు కొంపల్లి సమీపంలో కన్వెన్షన్ సెంటర్లు సైతం నిర్మించినట్లు తెలుస్తోంది.

**ఆయన పర్యవేక్షణలో రూ.15 వేల కోట్ల పనులు**

కాళేశ్వరం ప్రాజెక్టులోని 6, 7, 8 ప్యాకేజీలు, వాటి అనుబంధ పనులన్నీ శ్రీధర్ పర్యవేక్షణలోనే జరిగాయి. వీటన్నింటికీ కలిపి ప్రభుత్వం దాదాపు రూ.15 వేల కోట్లు వెచ్చించింది. శ్రీధర్‌పై ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు తొమ్మిది నెలల క్రితమే ఆయన్ని పనిచేస్తున్న స్థానం నుంచి మారుస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఆ ఉత్తర్వులు(ఎటాచ్‌మెంట్) ఇప్పటివరకు ఆయనకు చేరకపోవడం గమనార్హం. ప్రభుత్వంలో శ్రీధర్‌కు పలుకుబడి అధికంగా ఉందని, ఉన్నతాధికారులను మచ్చిక చేసుకోగలిగే సామర్థ్యం ఆయన సొంతమని, అవసరమైతే వారిపై ప్రభుత్వ స్థాయిలో ప్రభావం చూపగలిగిన నేర్పు ఆయనకున్నట్లు పేరుంది.

# 50 నిమిషాలు..18 ప్రశ్నలు..

- **మొదటి పేజీ తరువాయి**

ఓపెన్ కోర్టులో కాకుండా.. కేసీఆర్‌ను కమిషన్‌చైర్మన్‌పీసీ ఘోష్ వన్‌టు వన్ విచారణ చేశారు. ఈ సందర్భంగా కమిషన్‌అడిగిన ప్రశ్నలకు కేసీఆర్?సావధానంగా సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. కాళేశ్వరం భారీ ఇరిగేషన్ ?ప్రాజెక్ట్? కాబట్టి.. దాని నిర్మాణంపై తామే నిర్ణయం తీసుకున్నామని, కానీ ప్రాజెక్టులో టెక్నికల్ అంశాలన్నింటిపైనా వందకు వందశాతం ఇంజినీర్లే నిర్ణయాలు తీసుకున్నారని ఆయన వెల్లడించినట్టు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం కమిషన్ అడిగిన ప్రశ్నలకు కేసీఆర్? సమాధానాలు ఇవీ..

కమిషన్: బ్యారేజీల లొకేషన్ల మార్పు నిర్ణయం ఎవరిది?

కేసీఆర్: బ్యారేజీల లొకేషన్ల మార్పు పూర్తిగా టెక్నికల్? అంశం. అది కూడా ఇంజనీర్లే చూసుకుంటారు. టెక్నికల్? రిపోర్టులు, వ్యాప్కోస్? నివేదిక ఆధారంగా బ్యారేజీల స్థలాలు మార్చారు. ఇలాంటి విషయాల్లో రాజకీయ నిర్ణయాలేవీ ఉండవు.

కమిషన్: కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఎందుకు ఏర్పాటుచేయాల్సి వచ్చింది?

కేసీఆర్: కొత్తగా ఏర్పడిన తెలంగాణలో నీళ్ల కోసం కొత్త ప్రాజెక్టులు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. వాటికి నిధుల కొరత ఉండడంతో రుణ సమీకరణ కోసం కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆదాయం సమకూరేదాకా.. రుణాల చెల్లింపులకు సంబంధించి ప్రభుత్వం బాధ్యత తీసుకున్నది. వాస్తవానికి రుణాలు ఇచ్చిన సంస్థలు కూడా ప్రభుత్వ పూచీకత్తు కోసం అడిగాయి. అందువల్లే ఆ రుణాలకు ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చింది.

కమిషన్: కాళేశ్వరం ప్రాజెక్టు, ఆ ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణానికి కేబినెట్?ఆమోదం ఉందా?

కేసీఆర్: కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి విషయానికీ కేబినెట్ ఆమోదం ఉంది. ప్రతి అంశాన్నీ కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపాం.

కమిషన్: 2017 డిసెంబర్?9న ప్రాజెక్టుపై రివ్యూ మీటింగ్?జరిగింది కదా.. ఆ మీటింగ్?మినిట్స్?ఉన్నాయా?

కేసీఆర్: మీటింగ్?మినిట్స్‌లో అన్ని అంశాలు ఉన్నాయి. అందులో పేర్కొన్నవన్నీ నిజమే. బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియకు సంబంధించిన అంశాలన్నింటినీ సంబంధిత శాఖ అధికారులే చూసుకున్నారు. ప్రాజెక్ట్? డిఫెక్ట్? లయబిలిటీ పీరియడ్? అయిపోయాక.. ఆపరేషన్? అండ్?మెయింటెనెన్స్?(ఓఅండ్ ఎం) కోసం 2020 డిసెంబర్?28న జీవో 45ను జారీ చేశాం. అందుకు రూ.280 కోట్లు విడుదల చేశాం. బ్యారేజీల నిర్మాణం తర్వాత ఓఅండ్ ఎంను పక్కాగా చేశాం. బ్యారేజీ వద్ద ఈఈ స్థాయి అధికారిని నియమించాం.

కమిషన్: కాళేశ్వరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉన్నాయా? ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చాల్సి వచ్చింది?

కేసీఆర్: కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉన్నాయి. ప్రాజెక్టు కోసం 11 క్లియరెన్సులను కేంద్రం నుంచి తీసుకున్నాం. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని సెంట్రల్? వాటర్?కమిషన్ ?చెప్పింది. దీంతో వ్యాప్కోస్?, సీడబ్ల్యూసీ సూచనల మేరకే నీటి సోర్సును మేడిగడ్డకు మార్చాం. బ్యారేజీని షిఫ్ట్? చేయడానికి ముందు మూడు బ్యారేజీల స్థలాల్లో ఆకాశం నుంచి హెలికాప్టర్? ద్వారా లైడార్?సర్వే చేశాం. అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రధానికి నేనే స్వయంగా లేఖ రాశాను. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీని నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ససేమిరా అంది. 148 మీటర్లకే ఒప్పుకుంటామని స్పష్టం చేసింది. దాంతో పాటు మహారాష్ట్రవైపు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం కూడా ఉండడంతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ ముందుకు సాగలేదు. ఇక, తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు ఓపెన్?కెనాల్?నిర్మాణానికి సంబంధించి.. అక్కడ బొగ్గు బ్లాకులు ఉండడంతో సాధ్యపడలేదు. దీంతోపాటు సీడబ్ల్యూసీ సర్వేల మేరకు మేడిగడ్డ వద్ద 282.3 టీఎంసీల నీటి లభ్యత ఉన్నట్టు తేలింది. ఆ నీటి నుంచి 230 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకునేందుకు అవకాశం ఉంటుందని మా ప్రభుత్వం భావించి మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నది.

**50 నిమిషాలు..?18 ప్రశ్నలు**

కోర్టు హాల్‌లో కేవలం ఐదుగురు మాత్రమే ఉన్నారు. కమిషన్? చైర్మన్? జస్టిస్? పీసీ ఘోష్?, కేసీఆర్, కమిషన్?సెక్రటరీ, ఇద్దరు నోడల్?అధికారులు మాత్రమే విచారణ సందర్భంగా హాల్‌లో ఉన్నారు. 11:58 గంటలకు కేసీఆర్? విచారణ హాల్‌లోకి వెళ్లారు. అనంతరం కమిషన్ చైర్మన్?మధ్యాహ్నం 12:02 గంటలకు హాల్‌లోకి వెళ్లి విచారణ ప్రారంభించారు. దేవుడి మీద ప్రమాణంతో ప్రారంభమైన కేసీఆర్ విచారణ.. 12:52 గంటల వరకు సాగింది. మొత్తంగా 50 నిమిషాల పాటు సాగిన విచారణలో కేసీఆర్‌కు కమిషన్?18 ప్రశ్నలు సంధించినట్టు తెలిసింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను సమర్పించారని సమాచారం. దాంతో పాటు ప్రాజెక్టు పీపీటీనీ కమిషన్‌కు ఆయన అందించారు. ఇటీవల తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్?రావు పవర్ పాయింట్ ?ప్రజెంటేషన్? ఇచ్చిన పీపీటీలో కొన్ని మార్పులను చేసి కమిషన్‌కు కేసీఆర్? అందజేసినట్టు సమాచారం.

# కేసీఆర్.. కిషన్‌రెడ్డి ఒక్కటే

- **మొదటి పేజీ తరువాయి**

మాట్లాడారు. ఢిల్లీలో పార్టీ పెద్దలతో గత రెండు రోజులుగా జరిగిన చర్చలు తెలంగాణలో మంత్రుల శాఖల కేటాయింపుపై కాదని, కర్ణాటకలో కులగణన అంశంపై మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ కులగణన నమూనాను కర్ణాటకలోనూ అమలు చేయాలని నిర్ణయించిన అధిష్ఠానం.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లతో పాటు తనను పిలిపించి చర్చించిందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చేరిన వారికి తన వద్ద ఉన్న శాఖలను కేటాయిస్తున్నట్లు చెప్పారు.

పాత మంత్రులెవరైనా పనిభారం పెరిగిన కారణంగా తమ శాఖలను మార్చమని కోరితే తప్ప వాటి జోలికి పోమన్నారు. ఇంతవరకూ ఏ మంత్రీ ఆ విషయంపై తనను కలవలేదని స్పష్టం చేశారు.

**కులసర్వే ఆధారంగానే మంత్రివర్గ విస్తరణ**

"ఇదివరకు కర్ణాటక ప్రభుత్వం చేసిన కులగణన తెలంగాణ మాదిరి పక్కా ఫార్మాట్‌లో లేదు. కర్ణాటక ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి దాని గురించి వివరించడానికి పార్టీ పెద్దలు నన్ను పిలిచారు. మంగళవారం ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ, సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో సుమారు గంటన్నరపాటు దీనిపై మాట్లాడాం. తెలంగాణలో చేపట్టింది కేవలం కుల సర్వే కాదు. కుటుంబాల స్థితిగతులను 360 డిగ్రీల్లో తెలుసుకోవడానికి ప్రయత్నించాం. ఇంటింటికీ తిరిగి 60 రోజుల్లో 96.5% కుటుంబాల వివరాలను ఎన్యుమరేటర్లు సేకరించారు. 3.5% మంది ఆ సర్వేలో పాల్గొనకపోవడంతో వారికి మరోసారి అవకాశం ఇవ్వడానికి టోల్‌ఫ్రీ నంబర్లు, ఆన్‌లైన్ వ్యవస్థ, వార్డులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు పెట్టి వివరాలు సేకరించే ప్రయత్నం చేశాం. ఈ సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగానే మంత్రివర్గ విస్తరణ చేపట్టి ఎస్సీ, బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాం. కులగణన ఆధారంగా ప్రభుత్వపరమైన చర్యల గురించి మదింపు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ ఏర్పాటు చేశాం. ఆ కమిటీ సిఫార్సుల ప్రకారం ముందడుగు వేస్తాం.

శాఖల గురించి పార్టీ పెద్దలతో చర్చిస్తే తప్పేముంది?

తాను పార్టీ పెద్దలతో మంత్రి పదవుల గురించి మాట్లాడేందుకు వచ్చి ఉంటే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి, పీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి కూడా ఉండేవారు. దానిపై చర్చలేదు కాబట్టే వారెవరూ రాలేదు. మంత్రి పదవుల కేటాయింపు అంశం ముఖ్యమంత్రి అధికార పరిధిలోనిదన్నది వాస్తవమే. ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాదు. అందువల్ల శాఖల కేటాయింపు గురించి పార్టీ పెద్దలతో చర్చించడంలో తప్పు లేదు. భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు దిల్లీ పెద్దలతో మాట్లాడకుండానే మంత్రివర్గ విస్తరణలు చేపడుతున్నారా? దిల్లీలో ఉన్న మీడియా ప్రతినిధులు మీ ప్రధాన కార్యాలయం ఉన్న హైదరాబాద్‌కు వార్తలు పంపుతున్నట్లుగానే నేను మా పార్టీ ప్రధాన కార్యాలయం ఉన్న దిల్లీకొచ్చి మాట్లాడుతున్నా. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడేందుకు నేను 500 సార్లయినా ఇక్కడికొస్తా. నా గురించి అవాకులు చవాకులు మాట్లాడుతున్న భారాస నాయకులు ఉదయం లేచిన దగ్గరి నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు ఎందుకు వెళ్తున్నారు? మంత్రుల శాఖల కేటాయింపులో కాస్త ఆలస్యమైతేనే కొందరు పనిలేని నాయకులు ఏవేవో మాట్లాడుతున్నారు. కేసీఆర్ హయాంలో ఆరునెలలపాటు మంత్రివర్గమే ఏర్పాటు కాలేదన్న విషయం వాళ్లకు గుర్తులేదా?

**కిషన్‌రెడ్డే అతి పెద్ద సమస్య**

రాష్ట్రంలో కేసీఆర్-కేటీఆర్-కిషన్‌రెడ్డిల ఆలోచన ఒక్కటి కాబట్టే ఎవరూ కులగణన సర్వేలో పాల్గొనలేదు. కేసీఆర్, కేటీఆర్ ఏం చెబితే కిషన్‌రెడ్డి అది చేస్తున్నారు. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ముందుకెళ్లి అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని చెబితే కిషన్‌రెడ్డి దాన్నే సమర్థించారు. కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం ఏటీఎంలా మారిందని ఇదివరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా చెప్పిన మాటలను కూడా కాదని రాష్ట్ర భాజపా నాయకులు కాళేశ్వరాన్ని సమర్థించడం దేనికి సంకేతం? కేసీఆర్ మెట్రో విస్తరణను వ్యతిరేకిస్తే కిషన్‌రెడ్డి కూడా వ్యతిరేకిస్తున్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్‌జోషీలు తమ స్వరాష్ట్ర రాజధానులైన చెన్నై, బెంగళూరులకు మెట్రో ప్రాజెక్టులు తీసుకెళ్తే కిషన్‌రెడ్డి మాత్రం హైదరాబాద్‌కు మెట్రో రాకుండా అడ్డుపడుతున్నారు. రాష్ట్రం నుంచి 8 మంది భాజపా ఎంపీలున్నా ఏనాడూ ప్రధానమంత్రిని కలిసి అభివృద్ధి గురించి అడిగిన పాపాన పోలేదు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రాజెక్టుల వివరాలు ప్రధాని నాకు అందించిన వెంటనే అన్నింటినీ పరిష్కరించాను. బీబీనగర్ ఎయిమ్స్ సమస్యను కేంద్రమంత్రి నడ్డా నా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే ఆగమేఘాల మీద పరిష్కరించాను. ఏ ముఖ్యమంత్రీ ఇంత వేగంగా స్పందించలేదని ఆయన నన్ను ప్రశంసించారు కూడా. కానీ కిషన్‌రెడ్డి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర ప్రాజెక్టులపై ఆయన దిల్లీలోనో, హైదరాబాద్‌లోనో ఎందుకు సమీక్ష నిర్వహించరు? కావాలంటే నేను యంత్రాంగాన్ని తీసుకుని దిల్లీకి వస్తా. లేదా.. హైదరాబాద్ సెక్రటేరియట్‌లోనే ఏర్పాట్లు చేస్తా. ఆటోమేటిక్‌గా వచ్చే నిధులను తన ఘనతగా చెప్పుకోవడం తప్ప, కిషన్‌రెడ్డి స్వయంగా ప్రయత్నించి రాష్ట్రానికి తెచ్చిందేమీ లేదు. రాష్ట్రానికి అతిపెద్ద సమస్య కిషన్‌రెడ్డే" అంటూ సీఎం విమర్శించారు.

**తెలంగాణ దుష్మన్‌లను కాంగ్రెస్‌లోకి రానివ్వం**

కేసీఆర్ కుటుంబమంతా కొరివి దయ్యాలే. తెలంగాణకు తీరని ద్రోహం చేసిన ఆ కుటుంబంలో ఎవరికీ నేనుండగా కాంగ్రెస్‌లోకి ప్రవేశం ఉండదు. ఈ మాట రాసిపెట్టుకోండి. కవిత లేఖ ఒట్టి డ్రామా. వారి గురించి ప్రజలెవరూ మాట్లాడుకోవడంలేదన్న భయంతోనే లేఖ పేరుతో డ్రామా ఆడారు. కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయన్న కవిత.. తన తండ్రి కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తుంటే, ఆ దయ్యాలతో పాటే ఆమె కూడా ఉన్నారు. చట్టబద్ధంగా ఏర్పాటు చేసిన కమిషన్లు పిలిస్తే దాన్ని కక్ష సాధింపు అని చెప్పడంలో అర్థం లేదు. కాళేశ్వరంలో జరిగిన విషయాల గురించి నేను రెండురోజుల్లో విలేకర్ల సమావేశం పెట్టి అన్ని వివరాలూ చెబుతా. ఇదేమీ కమిషన్‌ను ప్రభావితం చేయడం కిందికి రాదు. కమిషన్ స్వతంత్రంగా పనిచేస్తుంది. దానికి, ప్రభుత్వానికి సంబంధం లేదు. మా దగ్గర ఉన్న రికార్డుల ఆధారంగా మా వాదనను ప్రజలకు వినిపిస్తాం.

కేసీఆర్ తన మంత్రివర్గంలో 13 మంది అగ్రవర్ణాల వారికి స్థానం కల్పించి.. 40% జనాభాకు ప్రాతినిధ్యం వహించే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కలిపి కేవలం 3 పదవులిచ్చారు. కానీ మేం ఎస్సీలకు నాలుగు మంత్రి పదవులు, ఒక స్పీకర్ పదవి కేటాయించాం. ఎస్టీలకు ఒక మంత్రి పదవి, ఒక డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చాం. రాష్ట్రంలో 29 మంత్రిత్వశాఖల్లో ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శుల పదవుల్లోనూ 80% మంది బలహీనవర్గాలకు చెందినవారే ఉన్నారు. మంత్రివర్గంతోపాటు, బ్యూరోక్రసీలోనూ సామాజిక న్యాయం అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది.

## చదువుకునే పిల్లలందరికీ 'తల్లికి వందనం'

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ విద్యార్థుల తల్లులకు శుభవార్త అందించింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకం అమలుకు ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేశారని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేయనున్నట్లు ఆయన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. వీరి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం మొత్తం రూ. 8745 కోట్లు జమ చేయనుంది. ఒకటో తరగతిలో కొత్తగా అడ్మిషన్ పొందే చిన్నారులతో పాటు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తు చేశారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, మెగా డీఎస్సీ ప్రకటన, దీపం-2 పథకాల అమలు దిశగా చర్యలు తీసుకున్నామని, తాజాగా 'తల్లికి వందనం' పథకం అమలుతో మరో ముఖ్యమైన హామీని నిలబెట్టుకున్నామని లోకేశ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ పథకానికి పచ్చజెండా ఊపడం సంతోషకరమని ఆయన అన్నారు.

## జనాభా పెరుగుదలలో ఇస్లాం ఫస్ట్..

- **మొదటి పేజీ తరువాయి**

మార్పులను విశ్లేషించాయి. ఇస్లాం వేగవంతమైన వృద్ధి: ముస్లిం జనాభా 2010 నుంచి 2020 వరకు 347 మిలియన్లు పెరిగి, 2 వందలకోట్లకు చేరింది. ఇది ఇతర మతాలన్నింటినీ కలిపినా వాటికంటే ఎక్కువ వృద్ధి. దీనికి ప్రధాన కారణం అధిక జనన రేటు ,యువ జనాభా. మత మార్పిడి మాత్రం దీని వృద్ధికి పెద్దగా దోహదపడలేదు. 2060 నాటికి ఇస్లాం క్రైస్తవ మతాన్ని అధిగమించే అవకాశం ఉందంటున్నాయి రిపోర్టులు. హిందూ మతం స్థిరమైన వృద్ధి: హిందూ జనాభా దాదాపు ప్రపంచ జనాభా వృద్ధి రేటుతోనే పెరిగింది. 2010 నుంచి 2020 వరకు 126 మిలియన్లు పెరిగి, 120కోట్లకు చేరింది. ప్రపంచ జనాభాలో హిందువుల శాతం 14.9శాతం దగ్గర స్థిరంగా ఉంది. క్రైస్తవ మతం తగ్గింది: క్రైస్తవ మతం ఇప్పటికీ ప్రపంచంలోనే అతిపెద్ద మతం అయినప్పటికీ 230కోట్ల జనాభా కలిగి ఉంది. అయినా దాని వాటా తగ్గింది. మత మార్పిడులు ,జనన రేట్లు తక్కువగా ఉండటం వల్ల 2010 నుంచి 2020 వరకు 1.8 శాతం తగ్గింది. మతపరంగా సంబంధం లేనివారు : మతపరంగా సంబంధం లేని వ్యక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది.ప్రపంచ జనాభాలో మూడవ అతిపెద్ద సమూహంగా ఉంది. ఈ రిపోర్టులు ప్రపంచంలో మతపరమైన కూర్పులో జరుగుతున్న ముఖ్యమైన మార్పులను హైలైట్ చేస్తున్నాయి.

## కొత్త మంత్రులకు శాఖలు.. మంత్రి వివేక్ వెంకటస్వామికి కార్మిక,మైనింగ్ శాఖ

- **మొదటి పేజీ తరువాయి**

బాధ్యతలు అప్పగించింది. ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్న శాఖలను కొత్త మంత్రులకు కేటాయించారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి కార్మిక,మైనింగ్, ఉపాధిశాఖలు.. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక శాఖ, స్పోర్ట్స్, కల్చర్ .. అడ్లూరి లక్ష్మణ్?కుఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ కేటాయించారు. బుధవారం (జూన్ 11) రాత్రి సీఎం రేవంత్ రెడ్డితో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు భేటీ అయ్యి మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చించారు. ఈ భేటీ అనంతరం కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేవంత్ రెడ్డి కేబినెట్?లోని కొందరు మంత్రుల శాఖల్లో కూడా మార్పులు జరుగుతాయని ప్రచారం జరిగింది. కానీ అలాంటిదేమి జరగలేదు. కేవలం ఇటీవల కొత్తగా ఎంపికైన ముగ్గురు మంత్రులకు మాత్రమే శాఖలు కేటాయింపు జరిగింది.

**మొత్తం 18 బెర్తుల్లో..**

కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 19 నెలల తర్వాత కేబినెట్‌ను విస్తరించారు. 2023 డిసెంబర్ 7న ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్?తో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. కేబినెట్‌లో సీఎం సహా 18 మందికి అవకాశం ఉంది. ఇప్పుడు కొత్తగా ముగ్గురు కేబినెట్‌లో చేరడంతో మంత్రుల సంఖ్య 15కు చేరింది. మరో 3 బెర్తులు ఖాళీగా ఉన్నాయి.

## మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో డ్రగ్స్ కలకలం.. రిసార్ట్‌పై పోలీసుల దాడి.. గంజాయి స్వాధీనం!

ప్రముఖ జానపద గాయని మంగ్లీ పుట్టినరోజు వేడుకలు వివాదాస్పదంగా మారాయి. చేవెళ్లలోని త్రిపుర రిసార్ట్‌లో అర్ధరాత్రి జరిగిన ఈ వేడుకలపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ పార్టీలో మాదకద్రవ్యాల వినియోగం జరిగిందన్న ఆరోపణలు, అధికారిక అనుమతులు లేకపోవడం, అక్రమంగా సౌండ్ సిస్టమ్స్ వాడటం వంటి పలు ఉల్లంఘనలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనతో పలువురు సినీ ప్రముఖులు కూడా పోలీసుల నిఘాలోకి వచ్చినట్లు తెలుస్తోంది.

చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భూపాల్ శ్రీధర్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఓ రహస్య సమాచారం ఆధారంగా ఈ దాడి నిర్వహించారు. తనిఖీల సమయంలో దామోదర్ అనే వ్యక్తి పార్టీ జరుగుతున్న ప్రదేశంలో గంజాయి సేవిస్తూ పట్టుబడ్డాడు. దీంతో, ఈ వేడుకల్లో మాదకద్రవ్యాల వినియోగం ఏ స్థాయిలో జరిగిందనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.పోలీసుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం, ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా మద్యం సరఫరా చేయడం వంటి కారణాలతో గాయని మంగ్లీపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అలాగే, అవసరమైన అనుమతులు లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించడానికి అనుమతించినందుకు త్రిపుర రిసార్ట్ జనరల్ మేనేజర్‌పైనా కేసు నమోదు చేశారు.

అంతేకాకుండా, ఎలాంటి సౌండ్ పర్మిషన్ లైసెన్స్ లేకుండా ఉపయోగిస్తున్న డీజే పరికరాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ పార్టీకి నటి దివి, సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్‌తో పాటు మరికొందరు ప్రముఖులు హాజరైనట్లు సమాచారం. కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా, పార్టీకి హాజరైన వారికి కూడా పోలీసులు నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఘటనతో టాలీవుడ్‌లో మరోసారి డ్రగ్స్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీకి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు తల్లులకు కానుకగా తల్లికి వందనం పథకం అమలు చేయనున్నట్లు ఏపీలోని కూటమి ప్రభుత్వం వెల్లడించింది. తల్లికి వందనం నిధులు విడుదలకు ప్రభుత్వం నిర్ణయించింది. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు రేపు ఖాతాల్లో జమ చేయనున్న ప్రభుత్వం తెలిపింది. కాగా, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది. దీంతో 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపజేయనుంది. ఇందులో భాగంగా తల్లుల ఖాతాల్లో రేపు ప్రభుత్వం రూ. 8,745 కోట్లు జమ చేయనుంది.

1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు కానుంది. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తారు. పథకం విధి విధానాలను ఖరారు చేస్తూ అధికారులు ఇవాళ జీఓ విడుదల చేయనున్నారు. ఇక, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన విషయం తెలిసిందే.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత, భీమ్ రావు పల్లి

● ఇందిరమ్మ కమిటీ సభ్యులు




**జూన్ 11 ( సీ కే న్యూస్) చేగుంట:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం నార్సింగి మండలం పరిధిలో ఉన్న భీమ్ రావుపల్లి గ్రామంలో బుధవారం నాడు ఇందిరమ్మ కమిటీ, లబ్ధిదారులకు ఇళ్ల పట్టలను ఎంపీడీవో ఆనంద్, సెక్రటరీ అంజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా ఎంపీడీవో ఆనందు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానివారు అధైర్య పడద్దని త్వరలోనే వారికి కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గర్జల కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన అధికారులకు నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గర్జల కుమార్, కిష్టరాములు. నాగరాజ్. మహేష్. కాపు ప్రకాష్. పుల్ల గళ్ళ బలరాం. తదితరులు పాల్గొన్నారు

## డబ్బులెందుకు దండగ చెంతనే అంగన్వాడి ఉండగా, సూపర్వైజర్ శైనీసువర్ణ




**జూన్ 11 ( సీ కే న్యూస్) చేగుంట** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అమ్మమాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమం బుధవారం నాడు, చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, చేగుంట మండల సూపర్వైజర్, శైని సువర్ణ, పాల్గొన్నారు, వారు మాట్లాడుతు ఈనెల 10.నుంచి 17 వరకు నిర్వహించాలి, ముందుగా అంగన్వాడి కేంద్రలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చూసుకొని పెరటీ తోటలుపై మరియు పచ్చదనంపై శ్రద్ధచూపాలి, మొదటి రోజు వచ్చే పిల్లల తల్లిదండ్రులతో అంగన్వాడి కేంద్రాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేసుకోవాలి కార్పొరేట్ విద్య సంస్థలకు దీటుగా, అంగన్వాడీలో, ఆటపాటలు, విద్య బోధన అందిస్తూ వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషక పదార్థాలు అందిస్తామన్నారు మరియు గర్భిణీలకు బాలింతలకు పోషక ఆహార విలువ పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలి, అంగన్ వాడీ, చిన్నారులను ప్రతి నెల బరువు ఎత్తు, క్రమం తప్పకుండా తియాలి, ప్రతి ఒక్క అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాబ్యాసం నిర్వహించాలి, ఈ కార్యక్రమంలో, సూపర్వైజర్,
శైనిసువర్ణ, అంగన్వాడీ టీచర్ మమత, ఆయ రజిత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీనివాస్, వినోద, ఆశ వర్కర్ లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన

**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి**



**జూన్ 11 ( సీ కే న్యూస్)** బాధిత కుటుంబాలను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం చేగుంట మండలం గ్రామం జైత్ర%శీ% తండా లోని మాలోత్ రిషివర్ధన్ తండ్రి రాజు వయసు 5 సంవత్సరలు వినికిడి లోపం ఆపరేషన్ కోసం 8,00,000 లక్షల %బాజ% అందజేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రిలీఫ్ పండ్ తో పాటు ఎల్ఓసి నిరుపేద కుటుంబాలకు చెదోడువాదోడుగా నిలుస్తున్నాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, జనరల్ సెక్రెటరీ మొజమిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్టి సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, అయిత పరంజ్యోతి, సంద్రుగు శ్రీకాంత్, లింగం, నదీమ్, జెల్ సింగ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# భద్రాద్రి జిల్లాలో కానరాని ఫుడ్ ఇన్స్పెక్టర్.






- ఇప్పటికీ కూడా ఎటువంటి అనుమతులు లేవంటున్న అధికారులు.
- రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లో కుళ్ళిపోయిన బిర్యాని..
- 5000 రూపాయలతో జరిమానా విధించి సరిపెట్టిన అధికారులు..
- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న రెస్టారెంట్..
- గూడెం లో అనుమతులు లేని రెస్టారెంట్లు.
- డ్రైనేజీ లను ఆక్రమించి అక్రమ రెస్టారెంటు కట్టడాలు
- అయినా పట్టించుకోని అధికారులు
- పలు దిన పత్రికల్లో అక్రమ కట్టటం అని ప్రచురించిన స్పందించని అధికారులు...
- సంవత్సరం అయినా స్పందించని అధికారులు
- ఆదాయానికి గండి కొడుతున్న చోద్యం చూస్తున్న అధికారులు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 11,** కొత్తగూడెం పట్టణం 27వ వార్డులో పోస్ట్ ఆఫీస్ సమీపంలోని సెయింట్ మేరీ స్కూల్ ఎదురుగా ఉన్న రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లో ఫ్యామిలీతో సరదాగా విందు కోసం వచ్చిన వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కుళ్ళిన, నిలువ చేసిన మాంసంతో బిర్యాని తయారుచేసి వచ్చిన కస్టమర్ల కళ్ళు కప్పి తాజా బిర్యానీ అని మోసం చేస్తున్న వైనం. ఇదే తరహాలో కుళ్ళిన మాంసం తో పురుగులు పట్టిన బిర్యానీ చూసి కస్టమర్లు యజమాన్యం ను అడగగా నిర్లక్ష్యంపు సమాధానం ఇవ్వడం గమనార్హం. గతంలో కూడా పలు రెస్టారెంట్ లపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేసి జరిమానా అందించిన పరిస్థితులు, మరి కొన్ని రెస్టారెంట్లను సీజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. డ్రైనేజీ పై అక్రమ నిర్మాణం నిర్మించిన రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఇంత వరుకు ఏ అధికారి స్పందించిన దాఖలు లేవు. మురికి కాలువపై రోజు అపరిశుద్ధ ప్రాంతంలో దూర్వసనతో అక్కడే వంటలు చేయటం కస్టమర్ల ఆరోగ్యం తో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ పైనే అక్రమ నిర్మాణం తో వాహనాల పార్కింగ్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు. రాజకీయ నాయకులు అండదండలతో అర్ధ రాత్రి వరకు రెస్టారెంట్ ఓపెన్ చేసి ఉండటం, పార్కింగ్ వాహనాలు రోడ్ల పైకి రావడంతో వాహనాల కు పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. రోడ్డుపై హెవీ వెహికల్స్ కు రోడ్డు కనిపించే పరిస్థితి లేకుండా యల్.ఈ.డి భారీ సెట్టింగ్స్ తో వాహనదారులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్, అందుకు సంబంధించిన అధికారులు తక్షణమే స్పందించి ఈ రెస్టారెంట్ పై చర్యలు తీసుకొని, ఇకమీదట ఇలా జరగకుండా తనిఖీలు ఎప్పటికప్పుడు చేయాలని, పట్టణ వాసులు కోరుతున్నారు. కుళ్ళిన మాంసం బిర్యానితో చేదు అనుభవం ఎదురైనా కుటుంబం మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. తూతూ మంత్రంగా 5000 రూపాయలు జరిమానా విధించారని వినికిడి ఇప్పటికైనా అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఇటువంటి అనుమతులు లేని రెస్టారెంట్లను తొలగించాలని నేషనల్ హైవే రోడ్డులను సైతం ఆక్రమించి ఫుట్పాత్ వ్యాపారాలు చేస్తూ ప్రజలకు వాహనదారులకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్న ఇటువంటి రెస్టారెంట్లను తొలగించాలని కోరుతున్న ప్రజలు.



## గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను శుభ్రంగా ఉంచడం స్కావెంజర్ల బాధ్యత.




**సి కె న్యూస్ జూన్ 11 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ మండలం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ కాంప్లెక్స్ పరిధిలోని 18 ప్రాథమిక , ఉన్నత పాఠశాలల పాఠశాలల్లో గౌరవ వేతనంతో పనిచేస్తున్న స్కావెంజర్ల శిక్షణ శిబిరం స్కూల్ కాంప్లెక్స్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విషయ నిపుణులు ఉపాధ్యాయులు శ్యాంసుందర్ పాఠశాల గదులు, వరండాలు ఆట స్థలం, మొదలుకొని టాయిలెట్స్ వరకు పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచడంలో స్కావెంజర్లు పోషించాల్సిన పాత్ర గురించి విపులంగా వివరించారు. శిక్షణలో పాల్గొన్న స్కావెంజర్స్ పాఠశాల గదులు, పరిసరాలు, టాయిలెట్లు ప్రయోగాత్మకంగా శుభ్రపరిచే మెలకువలను అందుకు ఉపయోగించాల్సిన శాస్త్రీయ సామాగ్రిని గూర్చి ఈ కార్యశాలలో తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సురేష్ ,పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి చెరుకు శివయ్య గౌడ్ నామినేషన్ దాఖలు .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 11.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.
స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ అధిష్టానం మేరకు కట్టుబడి ఉంటానని, మండల అధ్యక్ష పదవి కి అవకాశం ఇస్తే అధిష్టానం మేరకు పార్టీ కోసం పని చేస్తానని, ఎమ్మెల్యే ఆదేశం మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలుపుకొని పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, ఎమ్మెల్యే ఆదేశం మేరకు నాకు ఎలాంటి పదవి అవకాశం ఇచ్చిన పార్టీకి సేవ చేస్తానని, పార్టీ కార్యకర్తలకు మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఆశాభావం వ్యక్తపరిచినారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి నియోజవర్గ కోఆర్డినేటర్ మాజీ వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ ధనవంతి డాక్టర్ పులి అనిల్ సమక్షంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేస్తూ నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగిందని మీడియా ద్వారా తెలిపినారు.

## అమ్మ మాట -అంగన్వాడి బాట



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఐసిడిఎస్ తిరుమలాయ పాలెం ప్రాజెక్ట్ నాయకన్ గూడెం సెక్టార్ రాజుపేట గ్రామంలో డి డబ్ల్యు ఓ ఆదేశానుసారం అమ్మ మాట -అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంగనవాడి కేంద్రం పునః ప్రారంభ కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ సెంటర్లో లబ్ధిదారులకు ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూలో భాగంగా ఎగ్ బిర్యానీ వండి పెట్టడం జరిగింది... ఈ ర్యాలీ కార్యక్రమానికి విచ్చేసిన ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు గ్రామ పెద్దలందరికీ సమావేశం నిర్వహించి ప్రీ స్కూల్ మెటీరియల్ ఎగ్జిబిషన్ పెట్టి ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమా, రాజుపేట సబ్ సెంటర్ డాక్టర్ స్వప్న, ఏ యన్ మ్ సుజాత,అంగన్వాడీ టీచర్స్ రేణుక హైమ ఆశ వర్కర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

## వడియారం గ్రామంలో అంగన్వాడీ టీచర్ల బడిబాట ర్యాలీ

**జూన్ 11 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలంలోని వడియారం గ్రామంలో ప్రభుత్వ ఆదేశానుసారం అంగన్వాడి టీచర్లు ర్యాలీ నిర్వహించారు.
రెండున్నర సంవత్సరాల నుండి ప్రతి బాల బాలికలను అందుబాటులో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు.
ఈ కేంద్రాలలో ఉల్లాసవంతమైనటువంటి, ఉత్సాహకరమైనటువంటి.. ఆటపాటలతో అక్షరాలు, అంకెలు లెక్కించడం.. వంటివి అభినయాల గేయాలు నేర్పిస్తూ పాఠశాలకు సంసిద్ధం చేసే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు గ్రామ కార్యదర్శి విజయపాల్ అంగన్వాడీ టీచర్లు రమ, స్రవంతి, రేణుక గ్రామ పెద్దలు అంకన్న గారి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# మణుగూరు ఏరియాలో పర్యటించిన ఎస్టి ఉద్యోగ సంక్షేమ సంఘం ఉన్నతాధికారుల బృందం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 11,రోస్టర్ విధానంలో భాగంగా సంస్థలో ఎస్టీలకు సంబందించిన పోస్టుల ఖాళీలు వారితో వెంటనే పూర్తి చేయాలని అధికారులను చీఫ్ లైజనింగ్ అధికారి, జనరల్ మేనేజర్, ఇల్లందు ఏరియా వీసం కృష్ణయ్య ఆదేశించారు. మణుగూరు ఏరియా జిఎం కార్యాలయ సమావేశ మందిరం నందు ఎస్టి రోస్టర్ పరిశీలన కమిటీతో నిర్వహించిన సమావేశంలో అయిన మాట్లాడారు.
వారు మణుగూరు ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ వెంకట రామారావు గారితో కలిసి ఏరియాలో అమలు చేస్తున్న రోస్టర్ విధానాన్ని అయిన పరిశీలించారు. రికార్డులు తెప్పించి వాటిని తనిఖీ చేశారు. ఎస్టి ఉద్యోగులకు కేటాయించిన పదవులను వారితోనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. రోస్టర్ విధానం అమలులో కొన్ని సలహాలు సూచనలు ఇచ్చినారు. అలాగే మణుగూరు ఏరియాలో ఎస్టి లకు ప్రమోషన్లు అమలు చేస్తున్న తీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు.
ఈ సమీక్షా సంవేశంలో డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ , అధ్యక్షులు ఏ భాస్కర్, ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వర్ రావు




ఏరియా లైసన్ ఆఫీసర్ ఈ సతీష్ కుమార్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , డివై. ఎస్ఈ (సివిల్) డి.వి.ఎస్.ఎన్ ప్రవీణ్ , మరియు మణుగూరు విభాగం సింగరేణి కాలరీస్ ఎసి ఉద్యోగుల సంఘ సంక్షేమ సభ్యులు డి. శంకర్, అప్పా రావు, భూక్య కిషన్, బొర్రయ్య, జగన్ నాయక్, బానోత్ కృష్ణ, దశరత్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి పదవులు ఇవ్వాలి.- బద్దం సంజీవరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 11. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.
కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి మండల అధ్యక్ష పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల కో కన్వీనర్ బద్దం సంజీవ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు.
అధిష్టానం మేరకు ఏ పదవి ఇచ్చిన కట్టుబడి ఉంటానని పార్టీ బలోపే దానికి కృషి చేస్తానని.
1998 లో ఉమ్మడి నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా పని చేశానని 2004లో గ్రామ పంచాయతీ మెంబర్ చెక్ పవర్ గా పని చేశానని ఎమ్మెల్యే ఎలక్షన్ లో గ్రామంలో 480 మెజార్టీ వచ్చిందని ఎంపీకి 600 మెజార్టీ వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు,కాంగ్రెస్ పార్టీ కోసం అన్ని విధాల కష్టపడ్డానని నాకు అనుభవం ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి నాకు ఇవ్వాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు,ఈ మేరకు వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి నియోజకవర్గ ఆర్డినేటర్స్ వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ధనవంతి డాక్టర్ పులి అనిల్ సమక్షంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేస్తూ నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట, పాలంపల్లీలో ఘనంగా,

అంగన్వాడి టీచర్ మమత



జూన్ 11 ( సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండల్ పొలంపల్లీ గ్రామంలో ఘనంగా అమ్మ మాట. అంగన్వాడీ బాట ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ మమత, ఆయా రజిత, ఐసీడీఎస్ శైనీ సువర్ణ, ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు వినోద, విద్యార్తుల తల్లి దండ్రులు గర్భిణి స్త్రీలు బాలింతలు విద్యార్థులు పాల్గొన్నారు 2ం పిల్లలని 3 ం పిల్లలని 4 ంపిల్లలని అంగన్వాడీ కేంద్రం లో చేర్పించాలని అంగన్వాడీ టీచర్ మమత మరియు సూపర్వైజర్ శైని సువర్ణ, మాట్లాడుతూ అన్నారు అంగన్వాడీ కేంద్రం లో ఆట పాటలతో విద్య ఉంటుంది అలాగే మంచి పష్టికాహారం అలాగే పిల్లలను జాగ్రత్తగా చూసుకునే టీచర్ ఆయామ్మ. ఆట పాటలతో నేర్చుకునేందుకు రక రకాల ఆట వస్తువులు చదవడానికి రాయడానికి కా వలసిన నైపున్యాల పై ప్రత్యేక శ్రద్ధచూపుతామని అన్నారు ఆహ్లాదం ఆనందం అంగన్వాడీ ఆశయం,అంగన్వాడీ బడి అబివృద్దులఒడి అమ్మ ప్రేమని ఇస్తుంది, అంగన్వాడీ అభివృద్ధిని ఇస్తుంది, మరియు అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యాని పెట్టడం వల్ల పిల్లలు గర్భిణీలు స్త్రీలు బాలింతలు ఆనందం వ్యక్తం పరిచారు, మన గ్రామంలోని పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని వారు కోరారు

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.






భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 11,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారాని కి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు స్వప్న, రామకృష్ణ, శ్యామ్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అమాయక ఆదివాసీలపై యుద్ధం ప్రకటించిన మోడీ, షా.





**రాజ్యాగాన్ని ఉల్లంగిస్తున్న కేంద్రం చర్యలని ఎండగట్టాలి.**
**'ఆపరేషన్ కగార్'ముమ్మాటికీ రాజ్యంగ ఉల్లంగనే.**
**హత్యాకాండను నిలిపివేసి తక్షణమే శాంతి చర్చలు జరపాలి.**
**వామపక్ష, విపక్షాల సదస్సులో నేతలు.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 11,కొత్తగూడెం : మధ్యభారతంలోని అమాయక ఆదివాసీ గిరిజనులపై ప్రధాని మోడీ, హెూమ్ మంత్రి అమిత్ షా యుద్ధం ప్రకటించి హత్యాకాండకు పాల్పడుతోందని, ఈ చర్యలను దేశ ప్రజలు ముక్తకంఠంతో కండించాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సీపీఎం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్,టిజెఎస్ జిల్లా నాయకులూ మల్లెల రామనాథం, మాస్ లైన్ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు గౌస్ పాషా, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అనుదీప్, బిఎస్పి జిల్లా నాయకులు కురుమల్ల శంకర్, టిపిఎఫ్ జిల్లా నాయకులు ప్రశాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం 'శేషగిరిభవన్'లో జరిగిన వామపక్ష, విపక్షాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో నాయకులు మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని, ఆదివాసీ చట్టాలను కేంద్రప్రభుత్వం ఉల్లంగించి 'ఆపరేషన్ కగార్'పేరుతో దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందని, అమాయక ఆదివాసీ బిడ్డలను పొట్టనపెట్టుకుంటోందని ఆరోపించారు. దేశ రక్షణకోసం సరిహద్దుల్లో ఉంచాల్సిన సైనికులను ప్రజలకోసం పోరాడుతున్న మావోఇస్టులపైకి ఉసిగొల్పుతూ హత్యలకు ప్రేరేపిస్తోందని విమర్శించారు. 2026 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని అమిత్ షా ప్రకటించడాన్ని దేశ ప్రజలు కోరుకోవడం లేదని, పేదరిక నిర్మూలన, పూర్తి స్థాయిలో విద్య, వైద్యం, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని బాధ్యతగా కేంద్ర పాలకులు ప్రకటిస్తే ప్రజలు స్వాగతిస్తారని అన్నారు. అటవీ ప్రాంతంలో ఖనిజ సంపదకు కాపలాదారులుగా ఉన్న గిరిజనులను, మావోయిస్టులను మట్టిబెట్టి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే 'ఆపరేషన్ కగార్'కు కేంద్రం తెరలేపిందని ఆరోపించారు. తక్షణమే 'ఆపరేషన్ కగార్' పేరుతో జరుపుతున్న హత్యాకాండకు స్వస్తి చెప్పి శాంతి చర్చలను కేంద్రం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. గౌని నాగేశ్వరరావు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఫహీమ్, కె ఉమర్, కల్తీ వెంకటేశ్వర్లు, సతీష్, గోపాల్ రావు, దేవదానం, భూక్యా రమేష్, కృష్ణయ్య, సంజీవ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో. జక్క జంగారెడ్డి.


పార్టీ అధిష్టానం మేరకు పని చేస్తాను ఏ పదవిలోనైనా.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 11.వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో జక్కజంగారెడ్డి ఉన్నారు. బుధవారం మండల కేంద్రంలో జంగారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.గతంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఆర్గనైజర్ గా పని చేసిన అనుభవం, ఉందని ప్రధానంగా మండలానికి చెందిన యువతను ఏకతాటిన నడిపి ఎన్నికల్లో పార్టీ విజయానికి నిర్విరామంగా కృషి చేయడం జరిగిందన్నారు.పార్టీ ద్వారా అనేక పనులను నాణ్యతతో చేయడంతో పాటు పార్టీకి విశేషమైన గుర్తింపు తేవడానికి విశేషంగా కృషి చేయడం జరిగిందన్నారు. యువతకు పార్టీలో ప్రాధాన్యత కొరకు కృషి చేయడం జరిగిందని ముందు ముందు కూడా యువతకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తానని జంగారెడ్డి అన్నారు మండల స్థాయిలో యువత అన్ని రంగాల్లో ముందుండే విధంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సలహాలు సూచనలతో యువతకు ప్రాధాన్యత పెరిగే విధంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ ఆలేరు మండలకో-కోఆర్డినేటర్ మరియు వలిగొండ మండల కోఆర్డినేటర్ గా పదవి బాధ్యత చేపట్టి అందరినీ ఏకతాడిగా తీసుకువచ్చి 15 రోజుల్లో కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారని అన్నారు మండల అధ్యక్ష పదవి రేసులో తనకు ప్రాధాన్యత లభిస్తుందన్న ఆశాభావాన్ని జంగారెడ్డి వ్యక్తం చేశారు. ఈ మేరకు వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్స్ వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ధనవంతి డాక్టర్ పులి అనిల్ మరియు సమక్షంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేస్తూ నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో, మండలం నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# భూ భారతి తో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం.

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జూన్ 11, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని పునుకుల పంచాయితీ కార్యాలయం లో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో కొత్వాల పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. భూభారతి చట్టం ఆవశ్యకతను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ధరణి యాప్ తో రైతుల భూ సమస్యలు పేరుకు పోయాయని, దాని పరిష్కారానికే భూభారతి ఏర్పడిందన్నారు. రైతులు తమ భూ సమస్యలను రైతు సదస్సులలో అధికారులకు వివరించాలన్నారు. ఈనెల 20 తేది వరకు నిర్వించే రైతు సదస్సులను రైతులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఎం వెంకటేశ్వర్లు, రూరల్ ఆర్ఐ సిహెచ్ నలిన్ కుమార్, సర్వేయర్ గౌతం, శ్రావణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్ తదుతూరి తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకు తో కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందం.

**ఒక చారిత్రక ఘట్టం : సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్.**
**తొలిసారిగా సింగరేణి ఉద్యోగులకు అతి పెద్ద శాలరీ అకౌంట్ ప్యాకేజ్ అమలు.**
**పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈఓ అండ్ ఎండీ అశోక్ చంద్ర.**
**నేటి నుంచి అమలులోకి రానున్న ప్రమాద బీమా పథకం.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 11,రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే కోటి రూపాయలు ప్రమాద బీమా పథకం అమలు చేస్తుండగా.. సంక్షేమ ప్రయోజనాన్ని మరింత పెంచుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం కుదుర్చుకున్న కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.
బుధవారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాల కు గట్టి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు.
పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.
సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను పెద్ద ఎత్తున చేపడుతోందని సోలార్ విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎలక్ట్రిసిటీ తదితర రంగాలలోకి ప్రవేశిస్తుందనీ, ఈ నేపథ్యంలో బ్యాంకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు.
పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం నేటి నుండి సింగరేణి ఉద్యోగులకు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర



శాఖలకు కూడా విస్తరించనున్నమని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సింగరేణితో కలిసి ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.
కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఇంకా డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ పట్టాలను అందజేసిన సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి







**జూన్ 11 ( సి కే న్యూస్) చేగుంట :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ నిర్మాణంలో భాగంగా..నియోజకవర్గంలోని చేగుంట మండలం వడియారం, చందాయిపెట్ గ్రామంలో నిరుపేద కుటుంబ,లబ్ధిదారులకు బుధవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు., 8 లక్షల ఎల్ఓసి చెక్కు ను అందజేసినచెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట మండలం, జైత్రం తాండకు చెందిన రిషి వర్ధన్ కు 8లక్షల ఎల్ఓసి చెక్కు ను అందజేశారు, అనంతరం చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ, పదార్థాలు స్వీకరించారు,మరియు రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్ కొడుకు, కూతురు, సారి, దోతి ఫంక్షన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ వడ్ల నవీన్ కుమార్,జనరల్ సెక్రటరీ మొజామిల్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సమ్ ఒద్దీన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి సాయి కుమార్ గౌడ్, స్టాలిన్ నర్సిములు, ఆంజనేయులు, చౌదరి శ్రీనివాస్,కొండి శ్రీనివాస్,సంద్రుగు శ్రీకాంత్, ఆగం, మోహన్ నాయక్, బాసరాజు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుల మనుషులు అయితే ఇల్లు వస్తుందా!...

- అర్హతలు ఉన్న పేదలకు ఇల్లు రాదా!.....
- బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 11.** మీడియాతో మాట్లాడుతూ రాష్ట అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగిన అధికారులు ఆ పథకం యొక్క నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా ఇల్లు కేటాయించారని,ఒక వైపు సామాజిక న్యాయం పాటించి కుల గణన ప్రకారం ముందుకు సాగుతామని ముఖ్యమంత్రి చెబుతుంటే గ్రామాలలో నాయకుడి సామాజిక వర్గానికి సగం ఇల్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం అనీ అన్నారు ,గ్రామంలో సెంటు భూమిలేని పేదలకు కాకుండా రాజకీయ కోణంలో ఆలోచించి వారికి కాకుండా వారి కార్యకర్తలకే ఇల్లు కేటాయించడం సరైంది కాదని,రాజకీయ నాయకుల ఒత్తిడికి లొంగి నిబంధనలు తుంగలో తొక్కిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడం వలన నిజమైన లబ్ధిదారులు మోసపోయారని అన్నారు.

# అంగన్వాడీలు పసిపిల్లలకు అమ్మ ఒడి వంటిది

సూపర్వైజర్ చంద్రకళ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 11,**మూడేళ్లు నిండిన పసిపిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడిలా పనిచేస్తున్నాయని సూపర్వైజర్ చంద్రకళ అన్నారు. అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం భద్రాచలం పట్టణమ్ లోని జగదీష్ కాలనీ 1, ఆదర్శ నగర్, ఎన్ టీ ఆర్ కాలనీ అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించి నటువంటి కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటి కి వెళ్లి మూడేళ్ల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందజేసి సదుపాయాలు సౌకర్యాలు ఆహారం ఆరోగ్యం ప్రాథమిక విద్య అంశాలను వివరించారు. అలాగే దుమ్ముగూడెం ప్రాజెక్ట్ శాంతి నగర్ శాంతి నగర్ కాలనీ లో కూడా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు జ్యోతి, ప్రమీల, పద్మ, ఝాన్సీ మేరీ, విశాలి స్థానికులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఇంగ్లీష్ మీడియం చదువు

- కొంగా గూడా తండాలో బడిబాట కార్యక్రమం
- బొట్టుపెట్టిఆహ్వానిస్తున్న అంగన్వాడీ టీచర్ మహేశ్వరి

**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 11:**షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలో ప్రైవేట్ పాఠశాలలకు వద్దు ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించండి అని అంగన్వాడి టీచర్ మహేశ్వరి ఐ సి డి స్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఉదయ అన్నారు.బుధవారం నాడు ఫరూఖ్ నగర్ మండలంలోని కొంగ గూడ, తండాలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఐ సి డి ఎస్ ఉదయ, మాట్లాడుతూ..

విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని ప్రభుత్వ అంగన్వాడి కేంద్రంలలో మరియు పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన కొనసాగుతుందని విశాలమైన తరగతి గదులలో ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన ప్రత్యేక తరగతులతో పాటు వ్యక్తిగత శ్రద్ధ ప్రభుత్వము ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాం ఉచిత మధ్యాహ్న భోజనం మనోవికాసాభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు సౌకర్యం పుస్తకాలు ఇలా ప్రభుత్వము మౌలిక వసతుల కల్పనతో పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేస్తుందని కాబట్టి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులు లక్షల రూపాయల అప్పులు చేసుకొని ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ అంగన్వాడి కేంద్రలలో సైతం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు బొట్టు పెట్టి పిల్లలను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపలని కోరారు. కొంగ గూడ, తండాలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అంగన్వాడి టీచర్ మహేశ్వరి హెల్పర్ విజయలక్ష్మి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సభ్యులు, ఆశా మదర్స్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# కాలేశ్వరం కండ్ల ముందు కనిపిస్తున్న కండ్లు లేని కబోదుల్లాగా కాంగ్రెస్ వ్యవహరిస్తుంది

- విచారణ పేరుతో వేధిస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరు
- కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు సంతోషంగా ఉంటే కాంగ్రెస్ కు కడుపునొప్పి ఎందుకు?
- బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపాటు
- హైదరాబాద్ బీఆర్కే భవన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ షాద్ నగర్ బీ ఆర్ఎస్ శ్రేణులు ఆందోళన
- అధినేత కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు





**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 11:**విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ ను వేధింపులకు గురిచేసిన, ఇబ్బందులు పెట్టిన తెలంగాణ ప్రజలు ఊరుకోరని, తగిన రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కాలేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా బీఆర్కే భవన్ కు వచ్చిన అధినేత కేసీఆర్ కు మద్దతుగా షాద్ నగర్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అక్కడే ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పాలన కొనసాగుతుందని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అనవసరంగా వేధింపులకు గురిచేస్తూ మాజీ ప్రజాప్రతినిధులను, అధికారులను తీవ్రంగా బెదిరిస్తుందని వాపోయారు. మన కండ్ల ముందు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ప్రాజెక్టు ఫలాలు కనిపిస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కళ్ళు లేని కబోదుల వ్యవహరిస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లక్ష కోట్ల స్కామ్ జరిగిందని, అర్థం లేని ఆరోపణలు చేస్తూ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం ఎన్నడూ లేని విధంగా పంట సాగు జరిగిందని, రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం అంగీకరించిందని చెప్పారు. లక్షల ఎకరాలకు నీళ్ళని అందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేయడానికి మానుకోవాలని సూచించారు. అధినేత కేసీఆర్ కు మద్దతుగా తెలంగాణ ప్రజలందరూ నిలుస్తారని, రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే అనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించాలని అన్నారు. కేసీఆర్ ను ఉద్దేశ్యపూర్వకంగా వేధిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మరో మారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# షాబాద్ మండలంలో బీసీ సేన మండల కమిటీల ఏకగ్రీవ ఎన్నికఎన్నిక

- బీసీలు అన్ని రంగాలలో రాణించాలి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ
- బీసీలు తమ హక్కుల సాధన కొరకు ఏకం కావలసిన సమయం ఆసన్నమైంది రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్
- మండల అధ్యక్షులుగా కమ్మరి యాదగిరి చారి ఉపాధ్యక్షులుగా మున్నూరు గోపాల్ యువజన కమిటీ అధ్యక్షులుగా బండ అజయ్ కుమార్ లకు నియామక పత్రాలు అందజేసిన జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్




**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 11**: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం బీసీ సేన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు చంద్రశేఖర అప్ప మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ రిటైర్డ్ టీచర్ స్వామి శ్రీశైలం మాజీ సర్పంచ్ లింగం రాజు మహేందర్ మల్లేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు మాజీ సర్పంచులు తెలంగాణ ఉద్యమకారులు గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీలకు గత 30 సంవత్సరాల నుంచి ఆర్ కృష్ణ అన్న చేసిన సేవలను కొనియాడారు బీసీలకు అండగా ఉండి విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసిన ఘనత ఆర్ కృష్ణ అన్నకి దక్కిందని అన్నారు హాస్టల్లో చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించి వారు దేశ విదేశాల్లో ఈరోజు ఉన్నారంటే అది ఆర్ కృష్ణ అన్న బీసీలకు సాధించి పెట్టిన ఘనత అన్నారు మనం కూడా బీసీలను అన్ని రంగాలలో ఏకతాటి పైకి తీసుకొచ్చి రాజ్యాధికారం సాధించే విధంగా బీసీ సేన కృషి చేస్తుందని అన్నారు.

# రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ.

**సి కే న్యూస్** ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు.

కలెక్టర్ మరియు డీఈఓలకు ధన్యవాదాలు తెలిపిన–జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు సలీంపాషా,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం తదితరులు


Proc. Rc. No. 1311/DEO-RR/2025 Date: 10-06-2025

Sub: School Education – Rangareddy District – Providing fee concession to the children of Working Journalists studying in Private Unaided Schools – Orders for the academic year 2025–26 – Issued – Reg.

Ref: Representation dated 04-06-2025 received from the Telangana State Union of Working Journalists, Rangareddy District.

***

The Telangana State Union of Working Journalists, Rangareddy District, in the reference cited, have submitted a representation requesting continuation of the fee concession for the children of working journalists studying in private unaided schools for the academic year 2025–26.

In view of the above, it is informed that as per existing government guidelines, working journalists are eligible for a concession of up to 50% in school tuition fees for their children. The same is to be extended for the academic year 2025–26 as well.

Accordingly, all the Private Unaided Schools functioning in Rangareddy District are hereby instructed to grant fee concession up to 50% to the children of working journalists who are serving in any part of Rangareddy District, subject to verification of valid accreditation cards issued by the Government of Telangana.

The Mandal Educational Officers are instructed to communicate these orders to all private unaided schools under their jurisdiction and ensure strict implementation of the same.

District Educational Officer
Rangareddy District

To:
All the Private Unaided Schools functioning in Rangareddy District through the Mandal Educational Officers concerned.

Copy to:
- All Mandal Educational Officers in the District.
- Telangana State Union of Working Journalists, Rangareddy District.





రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం తీసుకెళ్లటంతో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి గారికి,డి ఈ ఓ సుశీందర్ రావు గార్లకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణలు,ఏలోక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీశైలం, రాఘవేందర్ యాదవ్ ,కె భాస్కర్, శ్రీనివాస్ ,రమేష్లు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.

# కెసిఆర్ కు మద్దతు పలికిన.. తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 11:**

షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ అంజయ్య యాదవ్ మరియు కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో హైదరాబాద్ బూర్గుల రామకృష్ణ భవన్ కు కాళేశ్వరం ప్రాజెక్టు విచారణకు బయలు దేరిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మద్దతుగా బయలుదేరిన కొందుర్గు మండల బిఆర్ఎస్ సీనియర్ పార్టీ నాయకులు

# స్నేహితుని కుటుంబానికి మిత్రులు సహాయం, మా మిత్రుడు మా మదిలో



**జూన్ 11, ( సి కే న్యూస్) చేగుంట:**స్నేహానికి మారుపేరు బాల్యమిత్రుడి కుటుంబనికి అర్థక సహాయం అందించిన, స్నేహితులు వివరాలకు వెళితే మెదక్ జిల్లా మసాయిపెట్ మండలం,పోతనపల్లి గ్రామానికి చెందిన బర్రె మహేష్, ఇటీవల అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న స్నేహితుడు ఇక లేడుఅని, విషయం తెలుసుకున్న, స్నేహితులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి వారి వంతు చిన్న సహాయంగా స్నేహితుని జ్ఞాపకం కోసం 20వేల రూపాయల ఆర్థిక సాహయం అందించిన స్నేహితులు,

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలకు భవిష్యత్తు

- అన్నారుగూడెంలో అంగన్వాడీ బడిబాట కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి



**తల్లాడ, జూన్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**అన్నారుగూడెం గ్రామం లో అమ్మవడి బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు , గ్రామ వైద్యాధికారి గోపి, పంచాయతీ సిబ్బంది, ప్రిస్కూల్ పిల్లలు, తల్లులతో 3 నుండీ 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ లో చేర్పించాలని, 5సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రైమరీ స్కూల్ లో చేర్పించాలని పురవీధులలో ర్యాలీ చేసి, 3-5 పిల్లల తల్లీ దండ్రులతో గృహసందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సత్యవతి, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ వైద్యాధికారి గోపి, పంచాయతీ సిబ్బంది,ప్రిస్కూల్ పిల్లలు, తల్లులు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు .

# మల్లూరు రహదారిపై ప్రమాదకరపు ప్రయాణం





- "చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం"
- "ప్రజా పాలనకి ప్రజల ప్రయాణానికి సంబంధమే లేదు"
- "ట్రాఫిక్ చట్టాలను ఉల్లంఘిస్తున్న మల్లూరు ఇసుక రీచ్."
- "మండల అధికారుల చొరవతో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న ఇసుక క్వారీ."

**"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లా మంగపేట మండలంలో మల్లూరు రహదారిపై ఇష్ట రాజ్యాంగ ఇసక లారీల పార్కింగ్ తనిఖీ చేయాల్సిన అధికారులే తొంగి చూడడం లేదు. ప్రమాదకరపు అంచులలో లక్ష్మీ నరసింహ స్వామి రహదారులు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక క్వారీలలో అక్రమాలకు పాల్పడితే సహించేదే లేదు అని చెపుతున్న మాటలకి జరుగుతున్న విషయాలకి సంబంధం లేకుండా ప్రవర్తిస్తున్న తీరు. ఇసుక క్వారీలలో జరిగే అక్రమాలకి అధికార పార్టీ అండదండలు ఉన్నాయి అనే ఆరోపణలు నిజమే అన్నట్టుగా ప్రవర్తిస్తున్న అధికారులు.. అధికారులను సైతం అడ్డుకుంటున్న అజ్ఞాత శక్తులను ఆపేది ఎవరు. ప్రమాదకరపు ప్రయాణంలో జరిగే ప్రాణ నష్టానికి బాధ్యులు ఎవరు. అనే విషయంపై స్థానిక గ్రామస్తులు ఆందోళనకి గురవుతున్నారు. ఎప్పటికప్పుడు సకల అధికారులతో తనిఖీలు జరుగుతున్న అధికారుల ఆంక్షలు సైతం పెడచెవిన పెడుతున్న ఇసుక రీచుల యాజమాన్యం తక్షణమే మల్లూరు రోడ్డు మీద ప్రమాదకరంగా ఉన్నటువంటి ఇసుక లారీలను తొలగించాలి అంటూ గ్రామస్తుల ఆందోళన..

# మ్మెల్యే మాగంటి గోపీనాథ్ సేవలు మరువలేనివి

- ఎల్లారెడ్డి గూడ బీఆర్ఎస్ మహిళ ఉపాధ్యక్షురాలు అంబికా రెడ్డి



**(హైదరాబాద్ సీకే న్యూస్ జూన్ 11)** హైదరాబాద్ జూబ్లీహిల్స్ వివరాల్లోకి వెళితే ఇటీవల అనారోగ్యంతో కన్ను మూసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి శ్రీనగర్ డివిజన్ బీఆర్ఎస్ శ్రేణులు నివాళులు అర్పించారు. ఎల్లారెడ్డి గూడ బీఆర్ఎస్ మహిళ ఉపాధ్యక్షురాలు అంబికా రెడ్డి, రాణి, శిరీష, మరియు తదితరులు మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో వారు చేసిన పనులను గుర్తు చేసుకున్నారు. ఈనెల జూన్ 08 న ఏఐజి హాస్పిటల్ లో తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే..

# అంకిరెడ్డి గూడెంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

- చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి నాగరాజు



**చౌటుప్పల్,జూన్ 11, సీకే న్యూస్** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం లోని లింగోజిగూడెం క్లస్టర్ లోని అంకిరెడ్డిగూడెం రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన నేడు గురువారం ఉదయం 9 గంటలకు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం" ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయ అన్నప్రసాద వితరణ కమిటీ వారిచే స్వామివారి సన్నిధిలో ఘనంగా జరుగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం జూన్ 11 సీకే న్యూస్**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో హై స్కూల్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ సన్నిధిలో ప్రతివారం జరుగుతున్న విధంగా ఈ వారం కూడా విశేషంగా ఎంతో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కమిటీ సభ్యులు మరియు భక్తులు అందించే విరాళాల ద్వారా ఎంతో ఘనంగా జరుపబడి సుమారుగా 1400 మంది స్వామివారి భక్తులు అన్నప్రసాదము నకు విచ్చేసి అన్నప్రసాదం స్వీకరించారని ఈ కార్యక్రమంలో బఫే ప్లేట్లు శ్రీనివాస షాపింగ్ మాల్ తడికమల శ్రీనివాస్ దంపతులు
పెరుగు మరి కొంతమంది దాతలు అందించి కిరాణా సరుకులకు కావలసిన సహకారం విరాళాల రూపంలో భక్తులు అందించిన వాటితో సమకూర్చగా కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగినదని ఈ కార్యక్రమంలో
చల్లా వరప్రసాద్
శీధరాల శ్రీనివాస వెంకట గంగాధర్ ,
కోటగిరి లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొని కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయిందని ఈ మొత్తం ఆర్గనైజింగ్ చేస్తున్న
కానూరి గంగాధరరావు మీడియా సుముఖముగా తెలియజేశారు.

# పాఠశాలలను సందర్శించిన కలెక్టర్



**గూడూరు: సీకే న్యూస్:**గూడూరు మండలంలోని పలు పాఠశాలలను బుధవారం రోజున సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ ఈ సందర్భంగా పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలను పర్యవేక్షించారు గూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల బాలుర ఉన్నత పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని కేజీబీవీ పాఠశాల ను సందర్శించి ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు గూడూరు ఎంఈఓ రవికుమార్ గూడూరు ఎంపీడీవో వీరస్వామి ఎంపీ ఓ సత్యనారాయణ గ్రామ కార్యదర్శులు ప్రధానోపాధ్యాయులు సదాశివ, రాముడు సునీత ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఏలూరు నగర అభివృద్ధి సంస్థ చైర్మన్ శివ ప్రసాద్ ను అభినందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం జూన్ 11 సీకే న్యూస్:**ఏలూరు, జూన్ 11: ఏలూరు నగర అభివృద్ధి సంస్థ (ఈ.యు.డి.ఏ) చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పెద్దిబోయిన శివప్రసాద్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. ఏలూరు ఈ.యు.డి.ఏ కార్యాలయంలో చైర్మన్ శివప్రసాద్ ను ఎంపీ మహేష్ కుమార్ బుధవారం కలిశారు. చైర్మన్ శివ ప్రసాద్ కు ఎంపీ మహేష్ కుమార్ పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఏలూరు నగర అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి పదవికి వన్నె తీసుకురావాలని ఎంపీ సూచించారు. ఏలూరు నగరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపే విషయంలో తనవంతు సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన శివప్రసాద్ కు అధిష్టానం చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించి సముచిత స్థానం కల్పించిందని ఎంపీ తెలిపారు. అనంతరం ఈ.యు.డి.ఏ చైర్మన్ శివప్రసాద్, అధికారులు ఎంపీ పుట్టా మహేష్ కు శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.

# చేనేత పరిశ్రమను ప్రభుత్వం పరిరక్షించాలి

- చేనేత రంగ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
- చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నరసింహ



**చౌటుప్పల్.జూన్ 11. సీకే న్యూస్**సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని అభివృద్ధి చేసెందుకు ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమను పరిరక్షించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... దేశంలో వ్యవసాయం తరువాత ఎంతో ప్రధాన్యత కలిగిన చేనేత పరిశ్రమ,పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతుందని అన్నారు. చేనేత కార్మికులు నేసిన బట్టలు కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ రెండు లక్షలకు పెంచి అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి, కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, గోశిక కర్ణాకర్, కందగట్ల గణేష్, చెన్న రాజేష్, వనం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు కు గిట్టుబాటు ధర కల్పించండి వ్యవసాయ మంత్రిని కలిసిన రైతు నాయకులు అల్లూరి రామకృష్ణ

**ఏలూరు జంగారెడ్డిగూడెం జూన్ 11 సీకే న్యూస్**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం టౌన్ ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరపు అచ్చే నాయుడు గారు ఏలూరు జిల్లా, పెదవేగి మండలం పర్యటించిన సందర్భంగా వారిని జంగారెడ్డిగూడెం తెలుగుదేశం రైతు నాయకులు అల్లూరి రామకృష్ణ , మరియు తుట్టగుంట మధు కుమార్, అభిరామ్ లు కలసి వర్జీనియా పొగాకు రైతుల కష్టాలను వివరించి 2024-2025 సంవత్సరంలో పొగాకు రైతుల పెట్టుబడులు గత సంవత్సరం కన్నా రెట్టింపు అయినందున మరియు గత సంవత్సరం కేజీ పొగాకు ధర రూ. 411/-లు గరిష్ట ధర కాగా ఈ సంవత్సరం రూ. 290/-లు తో ప్రారంభించి నేడు రూ. 220/-లుకు దిగుతూ వస్తోందని మరియు
పొగాకు ధరలు రోజు రోజుకి క్షీణిస్తున్నందున ప్రభుత్వం పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కనీసం కేజీ ఒక్క ఇంటికి రూ.350/-లు వస్తే తప్ప రైతాంగం గట్టెక్కడిని మరియు పొగాకు బోర్డు ద్వారా లో గ్రేట్ పొగాకు కొనిపించి రైతులను ఆదుకోవాల్సిందిగా
మరియు ఈ సంవత్సరం సన్న, చిన్న కారు రైతులు బ్యారెన్లు నిర్మించుకుని పొగాకు
పండించుకున్నందున పొగాకు బోర్డు లైసెన్సులు ఇప్పించవలసిందిగా
లేనియెడల వారికి పొగాకు సేల్ చేసుకునేందుకు సేల్ పర్మిట్లు ఇప్పించవలసిందిగా
కోరుచూ వినతి పత్రం పొగాకు రైతులు తరపున ఇవ్వడం జరిగినది. వినతి పత్రం స్వీకరించిన అనంతరం మంత్రివర్యులు సానుకూలంగా స్పందించడం జరిగినది.



CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

## బీఆర్ఎస్ కవితక్కను సైడ్ చేయడానికే సిద్ధమయిందా?

### వదిలించుకోవడానికే రెడీ అయ్యారా?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను పార్టీలో ఎవరూ దరి చేరనివ్వడం లేదు. ఆమెను ఒంటరి చేసినట్లే కనపడుతుంది. ఈ నెల 4వ తేదీన ఇందిరాపార్కువద్ద మహా ధర్నా చేశారు. అదీ కూడా కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చిందని ఆమె ధర్నాకు దిగారు. తెలంగాణ జాగృతి తరుపున కల్వకుంట్ల కవిత ధర్నాకు దిగారు. అంత వరకూ ఓకే. గతంలో కవిత ఏ కార్యక్రమం చేసినా బీఆర్ఎస్ లోని ముఖ్యమైన నేతలందరూ హాజరయ్యేవారు. తెలంగాణ ఉద్యమం నాటి నుంచి మొన్నటి వరకూ కవిత జాగృతి తరుపున తలపెట్టిన కార్యక్రమానికి నేతలందరూ హాజరై ఆమెకు అండగా నిలిచేవారు. కాని కట్ చేస్తే.. ఇప్పుడు సీన్ మారింది. కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ కు ఘాటుగా లేఖ రాయడం, బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తున్నారని ఆఫ్ ది రికార్డులో అన్న మాటలతో నాయకత్వం కూడా ఆమెకు దూరమయింది.

**బీఆర్ఎస్ నేతలు ఎవరూ...**

కల్వకుంట్ల కవిత కూడా తాను ఒంటరిగానే ప్రయాణం చేసేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. తెలంగాణ జాగృతి సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు తనకు కేసీఆర్ ఒక్కరే నాయకుడని చెప్పడం, జాగృతి తరుపున అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటూ వెళుతుండటం కొంత ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా తన సోదరుడు కేటీఆర్ పై ఆమె పరోక్షంగా చేసిన వ్యాఖ్యలతో కుటుంబానికి కూడా ఆమె దూరమయినట్లే కనిపిస్తుంది. ఆమె తన సోదరుడికి దూరం కావాలనే ఈ కామెంట్స్ చేశారు. దీంతో తెలంగాణ జాగృతి నిర్వహించే కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు ఎవరూ హాజరు కావద్దంటూ అధినాయకత్వం నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చాయట.

**అటు వైపు రాకుండా...**

అందుకే కవిత ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు బీఆర్ఎస్ నేతలు ఎవరూ అటు వైపు చూడలేదు. బీఆర్ఎస్ లో ఉన్న మహిళా నాయకులు, మాజీ మంత్రులు కూడా రాకపోవడంతో కారు పార్టీ నేతలు కవితకు దూరంగానే ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండటంతో పాటు కేసీఆర్ ఆదేశాలతోనే కవిత కార్యక్రమానికి నేతలు ఎవరూ హాజరు కాలేదని తెలిసింది. దీన్ని బట్టి చూస్తుంటే కవితకు కారు పార్టీ నుంచి సహకారం ఇక భవిష్యత్ లోనూ అందే అవకాశాలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆమెను బీఆర్ఎస్ లో ఒంటరి చేసే ప్రయత్నం ముమ్మరం అయిందని చెప్పాలి. మరి రానున్న కాలంలో అన్నాచెల్లెళ్ల మధ్య వైరం ఏ స్థాయికి వెళుతుందన్నది చూడాలి.

# గర్భిణి మీద 'టార్చ్'

గర్భంలోని పిండం, పుట్టిన శిశువు సరిగా ఎదగటంలో తల్లి ఆరోగ్యమే కీలకం. గర్భధారణ సమయంలో తలెత్తే ఎలాంటి ఇన్‌ఫెక్షన్లయినా బిడ్డ మీద విపరీత ప్రభావం చూపొచ్చు. టార్చ్ (టీఓఆర్‌సీహెచ్) ఇన్‌ఫెక్షన్లు మరింత ప్రమాదకరం. అందుకే వీటిని ముందుగానే గుర్తించటం చాలా ముఖ్యం. ఇందుకు తేలికైన రక్త పరీక్ష ఎంతగానో తోడ్పడుతుంది. ఇంతకీ దీని ప్రాధాన్యమేంటి? ఎవరికి అవసరం? ఎలా ఉపయోగపడుతుంది?

గర్భంలోని పిండం, పుట్టిన శిశువు సరిగా ఎదగటంలో తల్లి ఆరోగ్యమే కీలకం. గర్భధారణ సమయంలో తలెత్తే ఎలాంటి ఇన్‌ఫెక్షన్లయినా బిడ్డ మీద విపరీత ప్రభావం చూపొచ్చు. టార్చ్ (టీఓఆర్‌సీహెచ్) ఇన్‌ఫెక్షన్లు మరింత ప్రమాదకరం. అందుకే వీటిని ముందుగానే గుర్తించటం చాలా ముఖ్యం. ఇందుకు తేలికైన రక్త పరీక్ష ఎంతగానో తోడ్పడుతుంది. ఇంతకీ దీని ప్రాధాన్యమేంటి? ఎవరికి అవసరం? ఎలా ఉపయోగపడుతుంది?

గర్భిణులకు సాధారణంగానే రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. దీంతో ఇన్‌ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది. అందువల్ల జాగ్రత్త తప్పనిసరి. ముఖ్యంగా టార్చ్ ఇన్‌ఫెక్షన్ల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. టార్చ్ అంటే? ఇన్‌ఫెక్షన్ల తొలి అక్షరాల సముదాయం. టి (టాక్సోప్లాస్మోసిస్), ఓ (హెచ్‌ఐవీ, సిఫిలిస్, పార్వోవైరస్ వంటి ఇతర ఇన్‌ఫెక్షన్లు), ఆర్ (రుబెల్లా), సీ (సైటోమెగాలో వైరస్), హెచ్ (హెర్పిస్ సింప్లెక్స్ వైరస్).. వీటన్నింటినీ స్ఫురించేలా ఈ పేరు పెట్టారన్నమాట. ఇవి గర్భధారణ సమయంలో, కాన్పు సమయంలో తల్లి నుంచి బిడ్డకు సంక్రమించే ప్రమాదముంది. జబ్బులను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి పిండానికి ఉండదు కాబట్టి టార్చ్ ఇన్‌ఫెక్షన్లు గర్భధారణ సమయంలో చిక్కులు కలిగించొచ్చు. పిండం సరిగా ఎదగకపోవచ్చు. అవయవ లోపాలతో పుట్టొచ్చు. ఇన్‌ఫెక్షన్ల రకాలు, ఎదుగుతున్న సమయంలో వాటికి ఎంత సమయం వరకూ గురయ్యారనే దాన్ని బట్టి దుష్పరిణామాలు ఆధారపడి ఉంటాయి. గర్భం ధరించిన తొలిదశలో ఇవి దాడి చేస్తే మరింత ఎక్కువ నష్టం కలగొచ్చు. ఇక్కడే వీటిని గుర్తించే టార్చ్ పరీక్ష ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

**ఇదెలా ఉపయోగపడుతుంది?**

ఇన్‌ఫెక్షన్ల బారినపడ్డప్పుడు వాటిని ఎదుర్కోవటానికి శరీరం కొన్ని యాంటీ బాడీలను సృష్టించుకుంటుంది. వీటిని గుర్తించటమే టార్చ్ పరీక్ష ప్రత్యేకత. గర్భిణికి గానీ పిండానికీ గానీ ఇన్‌ఫెక్షన్ల లక్షణాలుంటే ఈ పరీక్ష చేస్తారు. తల్లికి ఇటీవలే ఇన్‌ఫెక్షన్ సోకిందా? ఇంతకుముందు ఎప్పుడైనా సోకిందా? అసలు జబ్బే లేదా? అనేవి ఇందులో తెలుస్తాయి. కాన్పు తర్వాత తల్లికి లేదా శిశువుకు ఇన్‌ఫెక్షన్ సోకినట్టు అనుమానించినప్పుడూ ఈ పరీక్ష చేస్తారు.

గర్భిణుల్లో అనుమానించేదెలా?

మామూలుగా గర్భిణులకు చేసే అల్ట్రాసౌండ్ స్కాన్‌లో పిండం ఇన్‌ఫెక్షన్‌కు సంబంధించిన సూచికలు ఉన్నట్టయితే అనుమానిస్తారు. కొన్నిసార్లు జ్వరం, చర్మం మీద దద్దు వంటి లక్షణాలతోనూ జబ్బులను పోల్చుకోవచ్చు. ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నవారికి గర్భిణులు సన్నిహితంగా ఉన్నప్పుడు లక్షణాలేవీ లేకపోయినా అనుమానించాల్సి ఉంటుంది.

గర్భస్థ శిశువులో అనుమానించేదెలా?

**పిండం ఎదుగుదల సరిగా లేనప్పుడు.**

స్కాన్ పరీక్ష చేసినప్పుడు కొన్నిసార్లు కడుపు భాగంలో ప్రకాశవంతమైన గీతల వంటి ఆకారాలు కనిపించొచ్చు. ఇవి రుబెల్లా ఇన్‌ఫెక్షన్‌కు సంకేతం కావొచ్చు.



గుండెలో లోపాలు.. ముఖ్యంగా పల్మనరీ కవాటం సంకోచించటం, గోడల మధ్య పొరలో రంధ్రం ఉండటం.

పిండం ఉబ్బటం (ఫీటల్ హైడ్రాప్స్). పార్వోవైరస్ ఇన్‌ఫెక్షన్ మూలంగా రక్తహీనత తలెత్తి పిండం శరీరమంతంటా ద్రవాలు పేరుకుపోతాయి. దీంతో పిండం ఉబ్బుతుంది.

**కాన్పు తర్వాత కూడా**

పుట్టిన తర్వాత శిశువులో ఇన్‌ఫెక్షన్లకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే తల్లీ, బిడ్డా ఇద్దరికీ పరీక్ష అవసరమవుతుంది. ఆ లక్షణాలు ఇవీ..

తల్లి కడుపులో పిండం క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఆయా నెలల్లో ఉండాల్సిన దాని కన్నా చాలా తక్కువ సైజుతో బిడ్డ పుట్టినప్పుడు.

వినికిడి లోపించటం, మానసిక ఎదుగుదల తగ్గటం.

మూర్ఛ.

పుట్టుకతో గుండె లోపాలు.

శుక్లాలు.

కాలేయం, ప్లీహం పెద్దగా ఉండటం.

ప్లేట్‌లెట్ల సంఖ్య తక్కువగా ఉండటం.

కామెర్లు.

**ఎవరికి అవసరం?**

గర్భిణులందరికీ టార్చ్ పరీక్ష అవసరం లేదు. కాబట్టి దీన్ని ఎవరికి చేయాలనేది గుర్తించటం చాలా ముఖ్యం. గైనకాలజిస్ట్, పిండానికి చికిత్స చేసే నిపుణులు, మైక్రోబయాలజిస్ట్ కలిసి ఎవరికి పరీక్ష అవసరమో నిర్ణయిస్తారు. ఇప్పుడు ఆయా ఇన్‌ఫెక్షన్లను వేర్వేరుగా గుర్తించే పీసీఆర్ వంటి పరీక్షలూ ఉన్నాయి. మైక్రో బయాలజిస్ట్ సలహా మేరకు వీటిని చేయాల్సి ఉంటుంది. ఇన్‌ఫెక్షన్ తొలిదశలో సూక్ష్మక్రిముల కల్చర్ లేదా యాంటీజెన్‌లను గుర్తించే పరీక్షలూ అవసరమవ్వచ్చు.

టార్చ్ ఇన్‌ఫెక్షన్లు ఎలా సోకుతాయి?

**టాక్సోప్లాస్మోసిస్:** ఇది పరాన్నజీవితో తలెత్తుంది. సరిగా ఉడికించని మాంసం లేదా పిల్లి మలం ప్రభావానికి గురికావటం వల్ల సోకుతుంది.

**హెచ్‌ఐవీ, సిఫిలిస్:** లైంగిక సంపర్కం, వైరస్‌తో కూడిన రక్తం వంటి వాటితో సంక్రమిస్తాయి.

**పార్వోవైరస్:** ఇది పెంపుడు జంతువుల నుంచి సంక్రమించే ఇన్‌ఫెక్షన్. ఇది జలుబు మాదిరిగా శ్వాస, దగ్గు, లాలాజలం ద్వారా ఒకరి నుంచి మరొకరికి అంటుకుంటుంది. రక్తం ద్వారానూ వ్యాపించొచ్చు.

రుబెల్లా: ఇప్పుడు చాలామంది రుబెల్లా టీకా వేయించుకుంటున్నారు. అందువల్ల ఇది అరుదనే చెప్పుకోవచ్చు. అయితే చిన్నప్పుడు ఎంఎంఆర్ టీకా వేయించుకోకపోతే తల్లి నుంచి బిడ్డకు సంక్రమించొచ్చు.

సైటోమెగాలో వైరస్: ఇదోరకం హెర్పిస్ వైరస్. ఇది లాలాజలం, ఇతర శరీర స్రావాల ద్వారా వ్యాపిస్తుంది.

హెర్పిస్ సింప్లెక్స్ వైరస్: ఇది ప్రధానంగా ఒకరి చర్మానికి మరొకరి చర్మం నేరుగా తాకటం ద్వారా సంక్రమిస్తుంది.

ఫలితాల అర్థమేంటి?

టార్చ్ పరీక్ష ఫలితాలను పాజిటివ్ లేదా నెగెటివ్‌గా సూచిస్తారు. ఆయా సూక్ష్మక్రిములకు సంబంధించిన ఐజీజీ, ఐజీఎం యాంటీబాడీలు ఉన్నట్టయితే పాజిటివ్‌గా, లేకపోతే నెగెటివ్ ఫలితం కనిపిస్తుంది.

గర్భిణుల్లో ఐజీఎం యాంటీబాడీలు ఉన్నట్టయితే అప్పుడు ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నారని అర్థం.

ఐజీజీ యాంటీబాడీ ఉండి, ఐజీఎం లేనట్టయితే అప్పుడు ఇన్‌ఫెక్షన్ చురుకుగా లేదన్నమాట.

ఐజీజీ యాంటీబాడీ ఉంటే గతంలో ఏదో ఒక టార్చ్ ఇన్‌ఫెక్షన్ బారినపడి ఉండొచ్చనే దానికి సంకేతం. ఇప్పుడు దాన్ని ఎదుర్కొనే రోగ నిరోధకశక్తిని సంతరించుకున్నారని భావిస్తారు.

ఒకసారి పరీక్ష చేశాక రెండు వారాల తర్వాత మరోసారి పరీక్ష చేసి చూస్తారు. రెండో పరీక్షలో ఐజీజీ యాంటీబాడీ మోతాదులు పెరిగినట్టయితే ఇటీవల ఇన్‌ఫెక్షన్ బారినపడినట్టు భావిస్తారు. ఒకవేళ రెండోసారి పరీక్షలో యాంటీబాడీల మోతాదులు పెరగకపోతే గర్భిణికి గతంలో ఇన్‌ఫెక్షన్ వచ్చి ఉండొచ్చని, ఇప్పుడు దాన్ని ఎదుర్కోవటానికి రోగనిరోధశక్తిని సంతరించుకొని ఉండొచ్చని అనుకోవచ్చు.

# నడుము జాగ్రత్త సుమా

మనల్ని నిటారుగా ఉంచేది, తేలికగా కదలటానికి తోడ్పడేది వెన్నెముకే. అయినా దీన్ని పెద్దగా పట్టించుకోం. ఇష్టమున్నట్టుగా కూర్చుంటాం, లేస్తుంటాం. ఎడాపెడా బరువులు ఎత్తేస్తుంటాం. ఏదైనా నొప్పి పుట్టేంతవరకూ అసలు వెన్నెముక ఉందన్న సంగతే మరచిపోతుంటాం. మొదట్లో నొప్పి కొద్దిగానే ఉండొచ్చు. ఏదో ఒక వైపునకు వంగినప్పుడో, తిరిగినప్పుడో నొప్పిగా అనిపించొచ్చు. క్రమంగా తీవ్రమై, పనులు చేసుకోవటానికీ ఇబ్బంది కలగొచ్చు.

మనల్ని నిటారుగా ఉంచేది, తేలికగా కదలటానికి తోడ్పడేది వెన్నెముకే. అయినా దీన్ని పెద్దగా పట్టించుకోం. ఇష్టమున్నట్టుగా కూర్చుంటాం, లేస్తుంటాం. ఎడాపెడా బరువులు ఎత్తేస్తుంటాం. ఏదైనా నొప్పి పుట్టేంతవరకూ అసలు వెన్నెముక ఉందన్న సంగతే మరచిపోతుంటాం. మొదట్లో నొప్పి కొద్దిగానే ఉండొచ్చు. ఏదో ఒక వైపునకు వంగినప్పుడో, తిరిగినప్పుడో నొప్పిగా అనిపించొచ్చు. క్రమంగా తీవ్రమై, పనులు చేసుకోవటానికీ ఇబ్బంది కలగొచ్చు.

**పెద్ద సమస్యే**

నడుం నొప్పి తరచూ చూసేదే. 30–50 ఏళ్ల వయసువారిలో సుమారు 20% మంది ఏదో ఒక సమయంలో నడుం నొప్పిని అనుభవించినవారే. అన్ని వృత్తుల్లోనూ గైర్హాజరీకి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ప్రపంచవ్యాప్తంగా నడుం నొప్పి సమస్య బారినపడుతున్నవారి సంఖ్య పెరుగుతూనే వస్తోంది.

జీవనశైలి మారటంతో..

**రకరకాల జీవనశైలి అంశాలు నడుం నొప్పికి దారితీస్తున్నాయి.**

శారీరక శ్రమ తగ్గటం

ఊబకాయం

కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, మొబైల్ ఫోన్లు చూస్తూ గంటల కొద్దీ ముందుకు వంగటం

భంగిమకు సరిపడిన కుర్చీలు, టేబుళ్ల వంటివి వాడకపోవటం

ఇలాంటివి పెద్దవారిలోనే కాదు, పిల్లల్లోనూ నడుం నొప్పికి కారణమవుతున్నాయి.

**మహిళలకు మరింత ముప్పు**

నడుం నొప్పి ముప్పు మహిళలకు ఎక్కువ. గర్భధారణ సమయంలో శరీరాన్ని నిటారుగా ఉంచుకునే క్రమంలో భంగిమ దెబ్బతింటుంది.



హార్మోన్ల మార్పులు.. ముఖ్యంగా రిలాక్సిన్ అనే హార్మోన్ విడుదల కావటం వల్ల కండరాలు, కండర బంధనాలు బలహీన మవుతాయి. కాన్పు తర్వాత తగిన వ్యాయామాలు చేయకపోతే తాత్కాలికంగా మొదలైన నడుం నొప్పి క్రమంగా దీర్ఘకాల సమస్యగానూ మారుతుంది.

పెద్ద పెద్ద బరువులు ఎత్తే కార్మికులకూ నడుం దెబ్బతినే ప్రమాదముంది.

రోజూ వ్యాయామం చేయనివారు సూట్‌కేస్, నీళ్ల బకెట్ వంటి బరువులను హఠాత్తుగా ఎత్తటమూ నడుం నొప్పికి దారితీయొచ్చు. ఇలాంటి సమయాల్లో పడే ఒత్తిడిని తట్టుకోవటానికి శరీరం సిద్ధంగా లేకపోవటం వల్ల తీవ్రమైన నొప్పి పుడుతుంది.

**కారణాలేంటి?**

సరైన పద్ధతిలో బరువులు ఎత్తక పోవటం.

భంగిమ దెబ్బతినటం.

వయసుతో పాటు వెన్నెముక, పూసల మధ్య డిస్కులు అరగటం. ఫలితంగా వెన్నుపాము లేదా నాడుల మీద ఒత్తిడి పడుతుంది. చుట్టుపక్కల ఎముకలు, కండరాలు, కండర బంధనాల వంటివి నాడులను ఒత్తిడి గురి చేయటమూ కారణం కావొచ్చు. దీంతో కిందికి కాళ్లలోకీ నొప్పి (సయాటికా) విస్తరిస్తుంది.

మూత్రకోశ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీలో రాళ్లు కూడా నడుం నొప్పికి దారితీయొచ్చు.

**నివారణ మార్గముంది**

బరువును అదుపులో ఉంచుకోవాలి. ఎత్తు, బరువు నిష్పత్తి (బీఎంఐ) 25, అంతకన్నా తక్కువగా ఉండేలా చూసుకోవాలి.

క్రమం తప్పకుండా యోగాసనాలు లేదా కండరాలను సాగదీసే వ్యాయామాలు చేయాలి. ఇవి బరువును తగ్గించనప్పటికీ కదలికలు సాఫీగా సాగటానికి, భంగిమ సజావుగా, శరీరం స్థిరంగా ఉండటానికి తోడ్పడతాయి.

కడుపు, వీపు భాగంలోని కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు చేయాలి.

బరువులను సరైన పద్ధతిలో ఎత్తాలి. నడుమును తిన్నగా ఉంచుతూ.. మోకాళ్లను వంచి, చేతులతో వస్తువులను పట్టుకొని పైకి లేపాలి.

ఎత్తు మడమల చెప్పులు ధరించొద్దు. ఇవి భంగిమను దెబ్బతీస్తాయి.

సిగరెట్ల జోలికి వెళ్లొద్దు. పొగ తాగితే వెన్నెముక, కండరాలకు రక్త సరఫరా తగ్గుతుంది, దెబ్బతిన్న భాగాలు కోలుకోవటం నెమ్మదిస్తుంది.

**చికిత్స ఏంటి?**

నడుం నొప్పికి తొలిదశలో గృహ వైద్యం సమర్థంగా పనిచేస్తుంది. తగినంత విశ్రాంతి తీసుకోవటం, వేడితో కాపడం లేదా ఐస్ అద్దటం, క్యాప్‌సైసిన్ వంటి వాటితో కూడిన పూత మందులు, నెమ్మదిగా నడుమును సాగదీయటం, నొప్పి మందులు మేలు చేస్తాయి. అయితే జ్వరం, మొద్దుబారటం, సూదులతో పొడుస్తున్నట్టు అనిపించటం, కాళ్లలోకి నొప్పి పాకటం, కాళ్లు బలహీనం కావటం వంటి లక్షణాలుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. శారీరక లక్షణాలను పరిశీలించి అవసరాన్ని బట్టి రక్త, ఎక్స్‌రే, సీటీ లేదా ఎంఆర్‌ఐ పరీక్షలు చేయిస్తారు. నాడుల ద్వారా విద్యుత్ సంకేతాలు ఎంత త్వరగా ప్రసరిస్తున్నాయో తెలిపే పరీక్ష కూడా చేయించొచ్చు. కొన్నిసార్లు పరీక్షల్లో ఎలాంటి కారణమూ బయటపడకపోవచ్చు. దీనికి చికిత్స చేయటం కష్టమవుతుంది కూడా. సాధారణంగా నొప్పి తగ్గించే, కండరాలను వదులు చేసే మందులు ఉపయోగపడతాయి. కొందరికి కొద్ది మోతాదులో కుంగుబాటు మందులూ అవసరమవ్వచ్చు. వీటితో ఉపశమనం కలగకపోతే చివరి మార్గంగా శస్త్రచికిత్స చేస్తారు.

# మృణాల్ ఆశలన్నీ ఆ సినిమా మీదే..!




బాలీవుడ్ లో రాణిస్తూ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది. తెలుగులో సీతారామం హిట్ కాగా నెక్స్ట్ వచ్చిన హాయ్ నాన్నతో కూడా సక్సెస్ అందుకుంది. ఐతే థర్డ్ మూవీగా చేసిన ది ఫ్యామిలీ స్టార్ మాత్రం నిరాశపరిచింది. ఆ సినిమా తర్వాత మృణాల్ నెక్స్ట్ ఛాన్స్ అందుకోవడానికి కాస్త టైం తీసుకుంది. మరి అవకాశాలు రాలేదా లేదా తనకు నచ్చిన కథలు రాలేదా అన్నది తెలియదు కానీ అమ్మడు ఏడాది దాకా టైం తీసుకుంది. ఐతే లేటెస్ట్ గా అడివి శేష్ హీరోగా వస్తున్న డెకాయిట్ ఛాన్స్ అందుకుంది మృణాల్ ఠాకూర్. డెకాయిట్ అంటూ ఒక లవ్ స్టోరీ విత్ యాక్షన్ మూవీతో రాబోతున్నారు. అడివి శేష్ చేస్తున్న ప్రతి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఓ పక్క గూఢచారి 2 సినిమా చేస్తూనే మరోపక్క డెకాయిట్ ని చేస్తున్నాడు అడివి శేష్. శేష్ తో మృణాల్ జత కడుతూ వస్తున్న డెకాయిట్ సినిమా నుంచి వచ్చిన టీజర్ అంచనాలను పెంచింది. ఐతే మృణాల్ చేతిలో ఉన్న ఏకైక తెలుగు సినిమా డెకాయిట్ మాత్రమే. అందుకే ఆ సినిమా మీదే తన ఆశలన్నీ పెట్టుకుంది అమ్మడు. డెకాయిట్ హిట్ పడితే మరికొన్ని అవకాశాలు వస్తాయి. ఐతే కథల ఎంపికలో మృణాల్ ఠాకూర్ కూడా తన ప్రత్యేకత చాటుతుంది. రెగ్యులర్ సినిమాల్లా కాకుండా హీరోయిన్ గా ఎంతోకొంత ఇంపాక్ట్ చూపించే కథలనే ఆమె సెలెక్ట్ చేసుకుంటుంది. తెలుగులో అయితే సీతారామం తో ఆమె క్రేజ్ పెరిగింది. ఐతే ఆ తర్వాత సినిమాలే ఆమె పాపులారిటీ కొనసాగించలేకపోయాయి. డెకాయిట్ సక్సెస్ అయితే మృణాల్ మళ్లీ టాలీవుడ్ లో వరుస సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. ఐతే తెలుగు సినిమాలు చేస్తున్నా కూడా బాలీవుడ్ లో కూడా ప్రాజెక్ట్ లు చేస్తుంది మృణాల్ ఠాకూర్. అమ్మడు చేస్తున్న సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తిగా ఉంటున్నారు. తెలుగు, హిందీ భాషల్లో మృణాల్ కి మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. సో రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ ని ఏర్పరచుకోవాలని చూస్తుంది. మరి అది ఎంతవరకు సాధ్యమవుతుందో చూడాలి.



నల్లని పూల చీరలో అనసూయ భరద్వాజ్ ఫ్యాషన్ స్టేట్మెంట్



నేహా మాలిక్ కేన్స్ 2025 రెడ్ కార్పెట్ వస్త్రధారణ




## బాలయ్య vs పవన్ వెంటాడుతోన్న ప్లాప్ సెంటిమెంట్!

సెప్టెంబర్ 25న రెండు పెద్ద పులులు తలపడబోతున్నాయి. రెండింటిలో ఎవరి పంజా పవర్ ఎంత? అన్నది తేలబోతుంది. దాదాపు ఏడేళ్ల తర్వాత ఇలాంటి సన్నివేశం తలెత్తడం విశేషం. అదీ రాజకీయంగా మిత్రు లైన తర్వాత పోరులోకి దిగడం అన్నది ఇదే తొలిసారి. ఆ పులులు రెండింటి గురించి ప్రత్యేకంగా పరిచ యం అవసరం లేదు. వాళ్లే నటసింహ బాలకృష్ణ.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. బాలయ్య నటిస్తోన్న –అఖండ 2 – సెప్టెంబర్ 25న రిలీజ్ చేస్తున్నట్లు ముందే ప్రకటించిన సంగతి తెలిసిందే. సరిగ్గా అదే తేదీకి పవన్ కళ్యాణ్ నటిస్తోన్న –ఓజీ– కూడా రిలీజ్ అవుతుంది. వాస్తవానికి ఓజీ ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ షూటింగ్ జాప్యం కారణంగా వీలు పడలేదు. దీంతో పవన్ వెళ్లి బాలయ్య ముందే ఫిక్స్ చేసు కున్న రిలీజ్ తేదీపై పడ్డారు. దీంతో ఇద్దరి మధ్య బాక్సాఫీస్ వద్ద టఫ్ ఫైట్ తప్పదు. నువ్వా? నేనా? అన్న రేంజ్ లో వార్ సాగుతుంది. అందులో ఎలాంటి డౌట్ లేదు. దీంతో ఎవరిలో ఎవరిది అప్పర్ హ్యాండ్ అవుతుందన్నది ఆసక్తికరం. బాలయ్య–పవన్ తలపడటం తొలిసారి కాదు. మొదటి సారి ఇద్దరు 2006లో పోటీకి దిగారు. బాలయ్య నటించిన –వీరభద్రం–..పవన్ నటించిన –బంగారం ఒకేసారి రిలీజ్ అయ్యాయి. రెండు అంచనాలు అందుకోవడంలో విఫలమయ్యాయి. అటుపై 12 ఏళ్ల తర్వాత పవన్ నటించిన –అజ్ఞాతవాసి –బాలయ్య నటించిన–జైసింహ– భారీ అంచనాల మధ్య రిలీజ్ అయ్యాయి. ఆ రెండు కూడా డిజాస్టర్ అయ్యాయి.

ఆ తర్వాత ఒకరికొకరు ఎదురు పడలేదు. మళ్లీ ఏడేళ్ల తర్వాత పోటీ బరిలో నిలిచారు. దీంతో ఆ చిత్రాల ఫ్లాప్ సెంటిమెంట్ కొంత వరకూ ఇద్దర్నీ వెంటాడుతుంది. మరి ఆ సెంటిమెంట్ ని బ్రేక్ చేసి సరికొత్త రికార్డుల దిశగా దూసుకెళ్తారా? అదే సెంటిమెంట్ ని రిపీట్ చేస్తారా? అన్నది చూడాలి.

## దళపతి ప్లేస్ కి ప్రమోట్ అయ్యేది ఎవరు..?



దళపతి విజయ్ సినిమాలకు గుడ్ బై చెప్పి రాజకీయాల్లోకి వచ్చేశాడు. చివరి సినిమా జన నాయగన్ పూర్తి అవ్వడమే ఆలస్యం ఇక సినిమాలు ఆపేసి జనాల్లోనే ఉండాలని వారి బాగోగులు చూసుకోవాలని బలంగా ఫిక్స్ అయ్యాడు. విజయ్ పొలిటికల్ ఎంట్రీని అక్కడ సినీ స్టార్స్ కూడా ఆహ్వానించారు. ఐతే విజయ్ సినిమాలు మానేస్తే కోలీవుడ్ లో టాప్ 1 ప్లేస్ ఖాళీ అయినట్టే. సూపర్ స్టార్ రజినీకాంత్, కమల్ హాసన్ ఉన్నా కూడా దళపతి విజయ్ ఇన్నాళ్లు టాప్ లో ఉంటూ వచ్చాడు. విజయ్ తో సమకాలీకులైన సూర్య, విక్రం, ధనుష్ లాంటి వారు మాత్రం ఆయనకు పోటీ అవ్వలేకపోయారు. ఆ తర్వాత వచ్చిన వాళ్లు కూడా సెపరేట్ గా ఫ్యాన్ బేస్ ఏర్పరచుకున్నారు కానీ విజయ్ ని టచ్ చేయలేకపోయారు. ఐతే ఇప్పుడు దళపతి విజయ్ సినిమాలకు దూరమవుతున్నాడు. సినిమాల్లో ఆయన టాప్ ప్లేస్ ఖాళీ అవుతుంది మరి ఆ ప్లేస్ ని ఎవరు ఆక్యుపై చేస్తారన్నది ఇంట్రెస్టింగ్ డిస్కషన్ నడుస్తుంది. విజయ్ తో పాటు ఆయనకు సమానమైన ఫ్యాన్ బేస్ ఉన్న వారిలో తల అజిత్ ఉన్నాడు. విజయ్ సినిమాలు మానేస్తే తల మొదటి స్థానం లోకి వస్తాడా అంటే అజిత్ తీసే సినిమాలు కేవలం యాక్షన్ ఓరియెంటెడ్ గా అడ్వెంచరస్ గా ఉంటాయి. అవి అందరి ఆడియన్స్ కి నచ్చాలని రూల్ లేదు. సో అజిత్ కి టాప్ 1 ఛాన్స్ ఉన్నా ఆయన వెరైటీ కథలు చేయాల్సి ఉంది. ఐతే ఈ టాప్ చెయిర్ పై అజిత్ కు అంతగా ఇంట్రెస్ట్ లేదని తెలుస్తుంది. ఇక సూర్య, ధనుష్, విక్రం వీళ్లు కూడా తమ సినిమాలు తాము తీసుకుంటూ వెళ్లడమే అన్నట్టుగా ఉన్నారు. సో కోలీవుడ్ లో ఈ టాప్ చెయిర్ ఆట లేనట్టుగానే అనిపిస్తుంది. ఐతే బయటకు అలా కనిపిస్తున్నా విజయ్ ప్లేస్ కోసం యువ స్టార్స్ సైతం ట్రై చేసే ఛాన్స్ లేకపోలేదు. ఈమధ్య కోలీవుడ్ లో శివ కార్తికేయన్ దూకుడు కూడా బాగానే ఉంది. సో ఏమో అతను వరుస సక్సెస్ లతో దూసుకెళ్తే టాప్ ప్లేస్ కి అతను వెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. మొత్తానికి విజయ్ సినిమాలు తీయడం మానేస్తే ఆయన స్థానంలో ప్రేక్షకులు ఎవరిని రీప్లేస్ చేస్తారు అన్న దాని మీద కోలీవుడ్ ఆడియన్స్ లో పెద్ద డిస్కషన్ నడుస్తుంది.